ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 10, అక్టోబర్ 2026 16 పేజీలు



# నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

అభివృద్ధి పనులను నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలి

ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్09: (ప్రభాతవార్త)

16వ పేజీలో...

# కట్టుగూడెం కాలువలో.. కల్లోలం

ప్రభాతవార్త ప్రతినిధి /భద్రాద్రికొత్తగూడెం: చంద్రుగొండ మండలం గుంపెన.. కట్టుగూడెం సెక్షన్లో సీతారామాలిఫ్ట్ మెయిన్ కెనాల్ సైడ్ లెయింగ్ అనేక చోట్ల చాలావరకూ దెబ్బతిన్నది. ఈమధ్యన ట్రయల్‌రన్ వేసిన సందర్భంగా 17.341702 డిగ్రీల లాటిట్యూడ్ 80.675218 డిగ్రీల లాంగెట్యూడ్ అక్షాంశాల వద్ద భారీ నాసిరకపు భాగోతాలు బయటపడ్డాయి. ఇందులో కొందరు ఇంజనీర్లు అనధికారికంగా చేస్తున్న వాదనల్లో పొంతన లేకుండా పోతున్నది. ఈ ప్రాంతంలో ని సాయల్ క్యారెక్టర్ ఎనాలిసిస్ ప్రాతిపదికన కొంత ప్రదేశాన్ని సైడ్ లెయింగ్ ఇవ్వకుండానే ఖాళీగా (ఏవిధమైన సిమెంట్ నిర్మాణం లేకుండా) వదిలేశామని.,అది లేకుండా నీరు వదిలామని అంటున్నట్లు తెలిసింది. ఒకవేళ ఇదే నిజమైతే కాలువల మార్గంలో అనేక చోట్ల సాయల్ బలంగానో లేక బండరాతితోనో ఉండటం సహజం.




2వ పేజీలో...

## సీతారామా ఎత్తిపోతలకు ఇదేం దుస్థితి

ఎక్కడుంది లోపం

సిసి నిర్మాణాల్లో ఈ లొసుగులేమి

కొన్ని ప్రాంతాల్లో కాంక్రీట్ నిజంగా చేయలేదా

వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిందే

మరో పక్కన ఇంటిలిజెన్సీ రహస్య విచారణ

వాస్తవానికి ఆ భాగంలో సైడ్ లేయింగ్ ఇవ్వకున్నా నష్టమేమీ ఉండదు. కానీ ఇంజనీర్లు ఎప్పుడూ అలా వదిలిన దాఖలాలు లేవు. నేల బలంగా ఉంది కాబట్టి అక్కడ కాలువల రెండు వైపులా ఎలాంటి సిసి చేపట్టకుండా ఉండరు. విధిగా నిర్మాణం జరిగి తీరుతుంది. మరి ఇదేమీ లేకుండానే ఎలా గాలికి విడిచి పెడతారు.., నీటిని ఎలా పారిస్తారు. అందువల్ల ఇంజనీర్లు చెబుతున్నట్లుగా వస్తున్న ఈ వార్తలు తప్పు. కానీ ఎలాంటి సైడ్ లెయింగ్ లేకుండానే కేవలం మట్టిఅంచులతో కూడిన కెనాల్లో నీటిని విడుదల చేసేశారు. దీంతో కోతకు గురై మట్టంతా కాలువమధ్యభాగంలోకి కొట్టుకువచ్చి పూడిక ఏర్పడింది. ఐతే ఇదే ప్రదేశంలో మరో చోట సైడ్ లెయింగ్



2వ పేజీలో...

## వైభవోపేతంగా శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ

# భూమిపూజ నిర్వహించాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తిరుమల తరహాలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

తిరుమల తరహాలో క్యూలైన్లు, బారికేడ్లు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలి

భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందుబాటులో ఉంచాలి

అక్టోబర్ 12న అల్లిపురంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ఆలయ భూమిపూజ

ఖమ్మం నగరంలోని అల్లిపురంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణ భూమిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. వేలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## పౌర సరఫరాల శాఖలో..

# అవినీతి తిమింగలం..!

మహబూబాబాద్, సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ జిల్లా మేనేజర్ (టెక్నికల్) నరసింహారావు

పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు

ఏకకాలంలో 7 చోట్ల ఏసీబీ అధికారుల సోదాలు

9.5 కోట్ల అక్రమ ఆస్తులు గుర్తింపు

ఏసీబీ డిఎస్పి వై రమేష్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.



సివిల్ సప్లై మేనేజర్ నరసింహా రావు

సీఎస్‌లో...

## ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఎల్1 జాబితాలోకి తీసుకురావాలి



16లో..

# వైభవోపేతంగా శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ భూమిపూజ నిర్వహించాలి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**తిరుమల తరహాలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**తిరుమల తరహాలో క్యూలైన్లు, బారికేడ్లు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలి**

**భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందుబాటులో ఉంచాలి**

**అక్టోబర్ 12న అల్లిపురంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ఆలయ భూమిపూజ**

**మీడియా సమావేశంలో నిర్వహించిన మంత్రి తుమ్మల**

ఖమ్మం బ్యూరో/కల్చరల్,ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలోని అల్లిపురంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణ భూమిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. వేలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో కలిసి మంత్రి భూమిపూజ ప్రాంగణాన్ని, ఏర్పాట్లను పరిశీలిం చి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ సోమవారం అల్లిపురంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుందని పేర్కొన్నారు.

దేవదేవుని ఆశీస్సులతో ఖమ్మం నగరంలో స్వామివారి ఆలయ నిర్మాణం చేపట్టడం సంతోష కరమ ని తెలిపారు. ఆలయ నిర్మాణం, నిర్వహణ బాధ్యత పూర్తిగా తిరుమల తిరుపతి దేవస్థానానిదేనని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌తో పాటు ఖమ్మం



నగరంలోనూ టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాలు నిర్మిస్తున్నట్లు వివరించారు.

**భక్తిభావం ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలి:**

ఆలయ భూమిపూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. పూజా కార్యక్రమాలకు అవసరమైన ఏర్పా ట్లను విస్తృతంగా చేపట్టాలని, ప్రాంగణమంతా ఆధ్యా త్మిక వాతావరణం ఉట్టిపడేలా చూడాలని ఆదేశించారు.

పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, దేవాదాయ తదితర శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని, అవసరమైన కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి శాఖకు నిర్దిష్టబాధ్యతలు అప్పగించాలని తెలిపారు. అధికారులు అంకితభావంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

**తిరుమల తరహాలో క్యూలైన్లు, బారికేడ్లు:**

తిరుమలలో అనుసరించే విధానాలను ఆదర్శంగా తీసుకుని భక్తుల రాకపోకలకు అనుగుణంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. భూ మి పూజ ప్రాంగణం, భోజన కేంద్రాలు, ప్రసాద పంపి ణీ కేంద్రాల వద్ద రద్దీ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎక్కడా తొక్కిసలాటకు అవకాశం లేకుండాముందస్తుజాగ్రత్తలుతీసుకోవాలనిస్పష్టం చేశారు.

**అన్నప్రసాదం, పులిహోర సమృద్ధిగా అందించాలి:**

భూమిపూజ కార్యక్రమానికి ఎంతమంది భక్తులు వచ్చినా అందరికీ నాణ్యమైన భోజనం అందించేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి తెలిపారు. భూమిపూజ జరిగే ప్రాంతానికి దూరంగా భోజన కేంద్రా లను ఏర్పాటు చేసి, ఎక్కువ సంఖ్యలో ఆహార పంపిణీ కౌంటర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.

ప్రసాద పంపిణీ కేంద్రాలను పెంచాలని, ప్రసాదం కోసం వచ్చే భక్తులకు క్రమబద్ధమైన క్యూలైన్లు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఎక్కువ సంఖ్యలో త్రాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు మజ్జిగ ప్యాకెట్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని తెలిపారు.

**పార్కింగ్, వైద్య, విద్యుత్ సదుపాయాలు కల్పించాలి:**

భక్తులు నాలుగు వైపుల నుంచి వచ్చే మార్గాలకు అనుగుణంగా పార్కింగ్ స్థలాలను గుర్తించాలని మంత్రి సూచించారు. పార్కింగ్ ప్రాంతాలు, వాహనాల రాకపో కల మార్గాలు, భక్తులు ప్రాంగణానికి చేరుకునే దారులకు సంబంధించిన వివరాలను మ్యాప్‌తో సహా సిద్ధం చేయా లని తెలిపారు. ఈ వివరాలను పోలీస్ శాఖ ద్వారా పాత్రికేయులకు అందించి, భక్తులకు ముందుగానే సమాచారం చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.

పుష్కరాల తరహాలో వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని, వైద్య సిబ్బంది, అవసరమైన వైద్య సదుపా యాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచడంతో పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయంగా జనరేటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ప్రాంగణంలో నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, అవసరమైన సిబ్బంది, యంత్రాంగాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. కార్యక్రమానికి వచ్చే పాత్రికేయులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.

**పార్టీలకతీతంగా భక్తులందరూ పాల్గొనాలి:**

ఖమ్మం నగరంలో ప్రజల సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని,అవసరమైన ప్రాంతాల్లో ప్రజలను ఒప్పించి రహదారుల విస్తరణ పనులు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు.

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో ఆలయం నిర్మించడం ఈ ప్రాంత ప్రజలకు దేవదేవుడు అందించే గొప్ప ఆశీర్వాదమని పేర్కొన్నారు. తిరుమలలో పాటించే క్రమశిక్షణ, భక్తిభావం, నిర్వహణ విధానాలు ఖమ్మం ఆలయంలోనూ అమలవుతాయని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఆలయ భూమి పూజ కార్యక్రమానికి హాజరై దేవదేవుని ఆశీస్సులు పొందాలని మంత్రి కోరారు. కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో విజయవంతం చేసేందుకు భక్తులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నిర్మాణం జరగడం అదృష్టంగా భావిస్తున్నామని తెలి పారు. ఆలయ నిర్మాణంపై ప్రజలు ఎంతో ఆసక్తి, భక్తిశ్రద్ధలు కనబరుస్తున్నారని పేర్కొన్నారు. భూమి పూజకు భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకా శం ఉన్నందున అన్ని శాఖల సమన్వయంతో అవస రమైన ఏర్పాట్లు చేపడతామని, కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు టీటీడీకి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో పవిత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల భద్రత, సౌకర్యాల కోసం పోలీస్ శాఖ తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. వాహనాల పార్కింగ్, భక్తుల రాకపోకలు, భోజన కేంద్రాలు, ప్రసాద పంపిణీ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేపట్టి, ట్రాఫిక్ నియంత్రణతో పాటు కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ భూమిపూజ కార్యక్రమం సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన సిబ్బంది, యంత్రాంగంతో చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమం పూర్తయ్యే వరకు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, టిటిడి దేవస్థానం, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కట్టుగూడెం కాలువలో కల్లోలం

## మొదటి పేజీ తరువాయి..

నిర్మాణం జరిగింది కానీ కేవలం ఒకసారి ట్రయల్ రన్‌కే లెయింగ్ కొట్టుకుపోయి కాలువలోకి జారిపోయింది. ఊడిన ఆ సిమెంట్ పెచ్చుల థిక్‌నెస్ గమనిస్తే దాని నాణ్యత ఎంత ఘోరంగా ఉందో ఇట్టే తెలిసిపోతుంది. గరిష్ఠంగా అంగుళంన్నర మందం కూడా లేదు. మరి ఆ సిసి లెయింగ్ పెచ్చులూడిపోకుండా ఎందుకుంటుంది. అస్సలు నిలబడదు. నిర్మాణాలు పూర్తిచేసుకుని ఒకటి రెండు ట్రయల్‌రన్స్ అయినా నడవక ముందే ఈ గుంపెన.. కట్టుగూడెం ప్రధాన కాలువ ఇలా సర్వనాశనమైతే ఈ భారీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కి భవిష్యత్తు ఏముంటుంది. వందల సంవత్సరాలు పొలాలకు సాగునీటిని చేర్చాల్సిన ఈ మహా యజ్ఞం ఈవిధంగా పురిట్లోనే సంధి రోగానికి గురయితే ఇక సమాజానికి ప్రభుత్వాలు ఏం సమాధానం చెబుతాయి. లోపం ఎక్కడుంది. ఇంజనీర్లు సరిగా పర్యవేక్షణ చేయడంలేదా.,లేక కాంట్రాక్టర్ల కక్కుర్తిపెత్తనం ముందు వీరి అజమాయిషీ తలదించుకు నిలబడుతున్నదా.. అనేది అదే ఇంజనీరింగ్ విభాగం ఆలోచిం చుకోవాలి. అదే సమయంలో ప్రభుత్వం వైపునుంచి కూడా బాధ్యత కనిపించాలి. గుంపెన వద్ద ప్రధాన కాలువ తో పాటు గతంలో ముల్కలపల్లి సెక్షన్లో ఆపైన పాల్వంచ సమీపంలోనూ ఈ మెగా ప్రాజెక్ట్ స్ట్రక్చర్స్ ఘోరంగా విఫలమ య్యాయి. ప్రభాతవార్త మాత్రమే ప్రతీ సందర్భంలో ఈ వాస్తవాలను ప్రజలముందుంచుతూ వచ్చింది. విచిత్రమేమంటే ఏరోజూ ఇంజనీర్లు గానీ కాంట్రాక్టర్లు గానీ., బయటికొచ్చి విధ్వంసానికి కారణాలను వెల్లడించే ప్రయత్నం చేయలేదు. నాణ్యతాలోపాలున్నాయనో., లేకపోతే లేవనో., ఫలానా సాంకేతిక ఇబ్బంది వల్ల ఇలా జరిగిందనో ఒకవేళ తప్పయితే సరిచేసుకుంటామనో.. ఇలా ఏదీ చెప్పలేదు ఇప్పటికీ చెప్పట్లేదు. ప్రభుత్వ మౌనం అనర్థానికి హేతువవుతుంది. ఈరోజు కాకున్నా రేపయినా ఇది సమాజ హితానికి మంచిది కాదు. ఇంతపెద్ద నిర్మాణం జరుగుతున్నప్పుడు ఎక్కడో ఏదో లోపాలు సర్వసాధారణం. కానీ అందుకు బాధ్యత వహించాల్సిన పాలనాంగాలు నోరుపెదపకపోతే అర్థమేమిటి. పోతే పోనీ మమ్మల్ని ఎవరేం చేస్తారులే అనేధీమా ఉందనే విమర్శలు సహజంగా వినిపిస్తుంటాయి. ఇదిలా ఉంటే ఇంటిలిజెన్సీ విభాగం ఈభారీ ప్రాజెక్ట్ వైఫల్యాలపై దృష్టి సారించింది. దుమ్ముగూడెం స్టార్టింగ్ పాయింట్ మొదలుకుని ప్రతీ చోటా కాలువలు ఇతరత్రా స్ట్రక్చరల్ ఫెయిల్యూర్స్ మీద విచారణ మొద లెట్టారు. క్షుణ్ణంగా అధ్యయనం చేసి సమగ్ర నివేదికని త్వరలో ప్రభుత్వానికి అందించనున్నారు. సరే వీరి పని వీరు చేస్తారు. ఈ నివేదిక ద్వారా వచ్చే ప్రతిఫలాలేమిటనేదే ఇక్కడ ప్రశ్న. ఎందుకంటే ఇందులోని పాత్రధారులూ సూత్రధారులూ కొందరు అన్నిరకాలుగా బలవంతులు. అలాంటి వారిపై ప్రభుత్వ పరంగా తక్షణ చర్యలుంటాయని ఆశిం చడం బహుశా అత్యాశే అవుతుందేమో తెలియదు. గత అనుభవాలు ఇలాంటి అనుమానాలు రేపుతూ ఉంటాయి. సరే ఇంటిలిజెన్సీ వారి ప్రయత్నం సఫలమై సమాజానికి మేలు కలిగితే అంతకన్నా ఇంకేం కావాలి.

# నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**అభివృద్ధి పనులను నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలి**

**ఖమ్మం బాలాజీనగర్‌లో రూ. 90 లక్షల సుడా నిధులతో సీసీ డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన**

ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్09: (ప్రభాతవార్త)

ఖమ్మం నగరంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.శుక్రవారం ఖమ్మం నగరంలోని 44వ డివిజన్ బాలాజీనగర్‌లో సుడా నిధులు రూ. 90 లక్షలతో చేపట్టనున్న సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో రోడ్ల విస్తరణ పనులను ప్రజలను ఒప్పిస్తూ, వారి అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకుని చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు అంగీకరించని చోట బలవంతంగా పనులు చేపట్టడం లేదని స్పష్టం చేశారు. నగర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యతనిస్తూ, అవస రమైన మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుం టున్నట్లు పేర్కొన్నారు. నగరంలో చేపట్టే అభివృద్ధి పనులన్నీ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని మం త్రి అధికారు లకు సూచించారు. నిర్మాణ పనులను సకా లంలో పూర్తి చేయడంతో పాటు, అవి దీర్ఘ కాలం మన్నికగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకో వాలని తెలిపారు. ప్రజలకు ఉపయో గపడే మౌళిక సదుపాయాల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

**మూడు కేసులు నమోదు.. 5 లీటర్ల నాటుసారా స్వాధీనం**

**800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**

బూర్గంపహాడ్ ,ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలో నాటుసారా తయారీ, విక్రయాల నియంత్రణే లక్ష్యంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు శుక్రవారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. భాస్కర్ నగర్, సారపాక, గాంధీనగర్, సంజీవరెడ్డిపాలెం గ్రామాల్లో నాటుసారా స్థావరాలపై తనిఖీలు చేపట్టారు.

ఖమ్మం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్, కొత్తగూడెం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఏ. శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు కేసులు నమోదు చేసి, ఐదు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే నాటుసారా తయారీకి సిద్ధం చేసిన సుమారు 800 లీటర్ల బెల్లం పానకం (వాష్)ను ధ్వంసం చేశారు.

**నాటుసారాపై ప్రజలకు అవగాహన**

దాడుల అనంతరం ఆయా గ్రామాల్లో అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నాటుసారా తయారీ, విక్రయం, రవాణా వల్ల కలిగే అనర్థాలను వివరించారు. నాటుసారా సేవించడం వల్ల ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగే ప్రమాదం ఉందని ప్రజలకు తెలియజేశారు. ఎవరైనా నాటుసారా తయారు చేసినా, విక్రయించినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ నాటుసారా కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు.ఈ దాడుల్లో భద్రాచలం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఏ. సీతారామరాజు, ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ చి. శ్రీహరి రావు, కొత్తగూడెం జిల్లా టాస్క్‌ఫోర్స్‌కు చెందిన సమీవుల్లా ఖాన్ పాల్గొన్నారు. వీరితో పాటు ఎక్సైజ్ సిబ్బంది కరీం, సీతారామ్, శ్రావణ్, రాకేష్, రమేష్ బాబు దాడుల్లో పాల్గొన్నారు

# ఆర్టీసీ కార్మికుల ఎన్నికల్లో ఎస్‌డబ్ల్యూఎఫ్ (సిఐటియు)ఘన విజయం

ప్రభాతవార్త గాంధీ చౌక్ అక్టోబర్ 9

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల గుర్తింపు ఎన్ని కల్లో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆరు డిపోలలో ఎన్నికలు జరగగా, మొత్తం 1792 ఓట్లు ఉండగా అందులో సిఐటియు అనుబంధ సంఘమైన ఎస్ డబ్ల్యూ ఎఫ్ 1114 ఓట్లతో ఘన విజయం సాధించింది.ఈ విజ యాన్ని అందించిన ఆర్టీసీ కార్మికు లందరికీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ సంగం కృతజ్ఞతలు తెలిపింది.

# దసరా సెలవులు..ఇంటి బాట పట్టిన విద్యార్థులు.

ఏన్కూరు, అక్టోబర్ 09, ప్రభాత వార్త :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుంచి..22వ తేదీ వరకు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు దసరా పండుగ సందర్భంగా సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో ప్రతి హాస్టల్లోని విద్యార్థులు అంతా శుక్రవారం ఇంటి బాట పట్టా రు.సాయంత్రం విద్యా సంస్థల పనివేళలు ముగియగానే విద్యార్థులు తమ తమ గ్రామాలకు తరలి వెళ్లారు. సెలవు లు పది కాలాలపాటు గుర్తుండి పోయేలా ఉంటాయి.ఉదయాన్నే లేవడం..స్కూలుకు వెళ్లిన విద్యార్థులు హాలిడేస్ ను ఎంజాయ్ చేయాలని ప్లాన్ చేసుకుంటున్నారు.పుస్తకాలతో కుస్తీలు



పట్టిన విద్యార్థిని విద్యార్థులు ఖుషి అవుతు న్నారు.కొంత మంది తమ తమ స్వ గ్రామాలకు వెళ్లేందుకు ఇప్పటికే రెడీ అయిపోయారు.మరి కొంతమంది ఈ హా లి డేస్ లో విహార యాత్రలకు వెళ్ళేందుకు ఫిక్స్ అవుతున్నారు.వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులను వారి వా రి కుటుంబ సభ్యులు..బంధుమిత్రులు వచ్చి వారి వెంట తీసుకువెళ్లారు.దీంతో ఏన్కూరు ప్రధాన సెంటర్ లో విద్యా ర్థులు వారి తల్లిదండ్రులతో కిక్కిరిసి పోయింది.విద్యార్థులు ఒకరికి..మరొకరు భాయి భాయి అంటూ చెప్పుకుంటూ తమ స్వగ్రామాలకు బయలుదేరారు.విద్యాశాఖ ఆదేశాల మేరకు దసరా సెలవులు ముగిసిన అనంతరం.. ఈనెల 23వ తేదీన పాఠశాల విద్య సంస్థలు పున: ప్రారంభం కానున్నాయి.జూనియర్ కళాశాలలకు 22వ తేదీ వరకు ఇం టర్ బోర్డు దసరా సెలవులను ప్రకటించింది.దేవి నవరాత్రులు కూడా 11వ తేదీ ఆదివారం నుండి ప్రారంభం కాను న్నాయి.

## మండలంలో డీపీవో వినోద్ విస్తృత పర్యటన

### క్షేత్రస్థాయిలో నూతన పెన్షన్ ల పై విచారణ

కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు పంచాయతీలల్లో జిల్లా పంచాయతీ అధికారి జి. వినోద్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. కొమ్మినేపల్లి పంచాయ తీలో ఉపాధి పనులకు వెళుతున్న కూలీలతో మాట్లాడారు.రోజు ఉపాధి పనికి వెళ్తే కూలీ ఎంత పడుతుందని కూలీలను ప్రశ్నించారు.గ్రామంలో ఇతర పనులు దొరుకుతు న్నాయా అని ఆరా తీశారు. ముచ్చర్ల గ్రామ పంచాయతీలో నిర్మిం చిన ఇంకుడు గుంతలను పరిశీలించారు.ఇంకుడు గుంతలు త్వరతిగతిన పూర్తి చేయాలని సిబ్బందిని కోరారు.గ్రామాల్లో ఇతర పనులు లేవని ఉపాధి పనులకు వచ్చే కూలీలకు పనులు కల్పించాలని సూచించారు.అదే విధంగా సాతానిగూడెం గ్రామంలో కొత్తగా మంజూరైన పెన్షన్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వివరాలను పరిశీలించారు. ఈ



కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వి వి ఎస్ శాస్త్రి,ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈ సి దామళ్ళ వెంకటేశ్వర్లు,సాతాని గూడెం సర్పంచ్ భూక్య రెడ్యా, ముచ్చర్ల , సాతానిగూడెం పంచాయతీ కార్యదర్శులు పి.అనురాధ, సిహెచ్ లావణ్య,ఉపాధి హామీ పథకం టెక్నికల్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు,మేట్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువతి మృతి.

**. ఇద్దరు చిన్నారులకు తీరని లోటు**

**మృతురాలి భౌతికకాయానికి నివాళులర్పించిన మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి**

ప్రభాత వార్త ఖమ్మం రూరల్

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డుకు చెందిన చల్ల ఉపేందర్ భార్య చల్ల కవిత (26) శుక్రవారం ఉదయం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు చిన్న కుమార్తెలు ఉండటంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.కవిత మృతి విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి మృతురాలి భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తుంబూరు దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ విషాద ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, ఇద్దరు చిన్నారులు తల్లిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబ పరిస్థితిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, కుటుంబానికి అండగా నిలిచి, చిన్నారుల



భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి సురేష్, యర్ర శేఖర్, రామిశెట్టి రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుర్రం రాకేష్ రెడ్డి, గంగారపు యాదగిరి,ఏపూరి తరుణ్,వడ్డకొండ భుజంగరావు, పొన్నెకంటి రమేష్, మల్లయ్య, బొర్రయ్య, రాము తదితరులు పాల్గొని మృతురాలికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రైలు ఢీకొని హోంగార్డు మృతి

మధిర అక్టోబర్ 9 ప్రభాతవార్త



విధి నిర్వహణలో ఉన్న హోంగార్డును ప్రమాదవశాత్తు సూపర్ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో మృతి చెందిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున మోటమర్రి రైల్వే స్టేషన్ పరిధిలో జరిగింది. ఖమ్మం రైల్వే హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు మృతుడు కటికల శ్రీనివాస్ రెడ్డి (58) విధి నిర్వహణలో భాగంగా మోటమర్రి రైల్వేస్టేషన్లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో అర్ధరాత్రి సమయంలో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఖమ్మం జి ఆర్ పి ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఖమ్మం రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఏ. సత్యనారాయణ కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటన స్థలంలో పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఆర్కే ఫౌండేషన్ సహకారంతో మధిర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి శవపంచనామానంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.



## డాన్ బాస్కో బాల భారతి లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

తల్లాడ అక్టోబర్ 9 ప్రభాతవార్త



పినపాక లోని డాన్ బాస్కో పాఠశాల తల్లాడ బాల భారతి విద్యాలయాల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆ పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మ ఆడి ఆలరింపజేశారు బతుకమ్మ పాటలు ఆడుకుంటూ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు విద్యార్థులు చదువుతోపాటు పండుగల యొక్క విశిష్టతను వివరించడం జరిగిందని డాన్ బాస్కో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి వివరించారు కార్యక్రమంలో కోటగిరి ప్రవీణ్ శ్రావణి ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు పాల్గొన్నారు

## తల్లాడ లో గ్యారమీ వేడుకలు

తల్లాడ అక్టోబర్ 9 ప్రభాతవార్త

తల్లాడ పట్టణంలో గార్మి వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పీర్ల చావిడి నుండి పీరీలను తల్లాడ పట్టణంలో ఊరేగింపు చేశారు ఈ సందర్భంగా ముజావర్ షేక్ ఈ సూప్ ఆధ్వర్యంలో మహిళలు యువకులు ర్యాలీలో పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు



## దుర్గామాతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు





కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త : మండల కేంద్రమైన కామేపల్లి లో దేవి శర న్నవరాత్రుల ఉత్స వాలలో భాగంగా గురు మందిరంలో దుర్గామాత కు శుక్రవారం ప్ర త్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ ఆధ్వర్యంలో వేద పండితులు,భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా పూజలు,అభిషేకాలు నిర్వ హించారు.దీంతో గ్రామంలో అప్పుడే పండుగ వాతావరణం తో పాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. భక్తులు భారీగా పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు

### మణుగూరులో పోలింగ్ 98 శాతం నమోదు





మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 09: మణుగూరు ఆర్టీసీ డిపోలో శుక్రవారం గుర్తింపు సంఘం ఎన్నికల పోలింగ్ అత్యంత ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఈ గుర్తింపు ఎన్నికల బరిలో మొత్తం 9 సంఘాలు పోటీ పడ్డాయి. మణుగూరు డిపోలో మొత్తం 241 ఓట్లకు గాను 226 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు 12 పోస్టల్ బ్యాలెట్లు కూడా దాఖలయ్యాయి. దీంతో 98 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఓట్లను లెక్కిస్తారని రిటర్నింగ్ అధికారి రజిత తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని డీఎస్పీ వంగ రవీంద్రారెడ్డి, సీఐ పాటి నాగబాబు సందర్శించి పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐలు నగేష్ కు మార్, ఎస్ఐ రావూఫ్ ల ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## టేకుల తండా పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త : కామేపల్లి మండలం టేకుల తండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు,గ్రా మస్తులతో కలిసి సర్పంచ్ జర్పలా రెడ్డి బతుకమ్మ పాటలకు ఆడి పాడి సందడి చేశారు.పండుగ వాతావర ణం లో ఘనంగా నిర్వహిం చిన బతుకమ్మ సంబరాల లో ఉప సర్పంచ్ లకావత్ నందా,ఉపాధ్యాయులు టి.వీరన్న,ఎం.రాజా,సపావట్ కిషన్,అంగన్వాడీ టీచర్లు భారతి,కౌసల్య, సిబ్బంది, గ్రామస్తులు చిన్నా, వెంకటేష్,కాశిరాం,నవీన్ లాలి,రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తల్లాడ అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెం లక్ష్మీ నగర్ గోపాలపేట నరసరా వుపేట గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్కో ఏఈ రాయల ప్రసాద్ తెలిపారు అన్నారుగూడెం ఫీడర్లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని ప్రసాద్ విజ్ఞప్తి చేశారు




# ప్రజా పాలనలో అభివృద్ధికి ప్రాధాన్యం

## 70 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

పేద కుటుంబాల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 70 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2,655 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులకు ఇళ్లు అందిస్తున్నామని తెలిపారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలతో పేద కుటుంబాలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల అభివృద్ధికి రూ.186 కోట్ల నిధులు మంజూరయ్యాయని, చెరువు సింగారం రహదారికి రూ.2 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. గోదావరి వరదల నివారణకు కరకట్ట నిర్మాణానికి రూ.36 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు నీటిని కృష్ణసాగర్, ముసలిమడుగు, లక్ష్మీపురం, నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం గ్రామాలకు అందించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొ వెల్లడించారు. నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని, బాల్యవివాహాలను అరికట్టి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఈ బ్లాక్ మహిళా అధ్యక్షులు బర్ల నాగమణి, పార్టీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వారాల వేణు, ఎంపీడీవో జములా రెడ్డి, ఎంపీ ఓ రామకృష్ణ, స్థానిక సర్పంచ్ మందా నాగరాజు, ఉప సర్పంచ్ గుండె వెంకన్న, డిప్యూటీ తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ చారి, మండల హౌసింగ్ ఏఈ ఉదయ్ కిరణ్, సర్పంచులు బాదం వెంకటేశ్వర రెడ్డి, పూణెం సురేందర్, బానోత్ పద్మ, బొర్ర సుభద్ర, తాటి వాణి, తాటి లక్ష్మి, బొల్లి నిరోష, శర్వ నాగమణి, మాజీ ఎంపీపీ కైపు రోసిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, యువజన నాయకులు భజన ప్రసాద్, చల్లా వెంకటనారాయణ, బాదం రమేష్ రెడ్డి, ఇంగువరమేష్, పార్టీ మండల యూత్ అధ్యక్షులు హరీష్, యువజన విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షులు రహీమ్ ఖాన్, మండల యువజన విభాగం ఉపాధ్యక్షులు సుశాంత్ రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, దాసరి సాంబ, చిప్పా రాజు, కాటం వెంకట్రామిరెడ్డి, వివిధ శాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు , లబ్ధి దారులు, తదితరులు పాల్గొన్నారు.



## 95 విద్యాసంస్థల్లో ఉచిత కంటి పరీక్షలు

భద్రాచలం, అక్టోబర్ 9(ప్రభాతవార్త):



గిరిజన విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు, కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో శుక్రవారం తొలి విడత శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీఓ బి.రాహుల్ సూచనలు, సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చైర్మన్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు, వైస్ చైర్మన్ చల్లగుళ్ల నాగేశ్వరరావు తెలిపారు. తొలి విడతలో 95 గిరిజన విద్యాసంస్థల్లో 25 వేల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. కంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు అవసరాన్ని బట్టి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేయనున్నారు. ప్రారంభ శిబిరంలో 300 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. రెండో విడతలో సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ కళాశాలల్లోనూ ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.సుమలత, వైస్ ప్రిన్సిపాల్ పుణ్యవతి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భద్రాచలం నుండి చంద్రుపట్ల వరకు రహదారిని నిర్మించండి

### రాష్ట్ర మంత్రిని కలిసి వినతి పత్రం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 9)



భద్రాచలం నుండి చెంద్రుపట్ల వరకు ఉన్న ప్రధాన రహదారిని త్వరితగతిన పునర్నిర్మించాలని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డిని శుక్రవారం హైదరాబాదులో కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు తో కలిసి దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పూజారి సూర్యచంద్రరావు కెల్లా శేఖర్ రాష్ట్ర మంత్రిని కలిశారు ఈ సందర్భంగా ప్రధాన రహదారి పై మంత్రికి వివరించారు అలాగే దుమ్ముగూడెం మండలంలోని ఆదివాసీలకు చెందిన వారసత్వ భూములకు పట్టాలు అందక ఏజెన్సీలో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారసత్వ పట్టాలు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రికి విన్నవించుకున్నారు దీనికి స్పందించిన మంత్రి త్వరలో సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు



## ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు

### పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### తేజావత్ సోనా నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

సారపాక, ప్రభాతవార్త:

పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని పినపాక శాసనసభ్యులు, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబానికి భద్రతను, ఆత్మగౌరవాన్ని అందించడంతో పాటు మెరుగైన జీవనానికి పునాది వేస్తుందని పేర్కొన్నారు. తాళ్లగొమ్మూరు గ్రామ పంచాయతీ లో తేజావత్ సోనా నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహాన్ని సందర్శించి, ఇంటి యజమాని తేజావత్ సోనా, ఆమె కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. పేదల సొంతింటి కలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం భరోసాసొంత ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఎంతో ముఖ్యమైన కల. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు సొంత ఇంటి నిర్మాణం కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుంటాయి. ఇలాంటి కుటుంబాలకు అండగా నిలిచి, వారికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు జరుగుతోంది. సొంతింటి నిర్మాణం పూర్తిచేసుకుని గృహప్రవేశం చేసుకోవడం ప్రతి లబ్ధిదారుడి జీవితంలో చిరస్మరణీయమైన ఘట్టంగా నిలుస్తుంది. ఈ నేపథ్యంలోతాళ్లగొమ్మూరులో తేజావత్ సోనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకుని గృహప్రవేశం నిర్వహించుకోవడం ఆ కుటుంబంలో ఆనందాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జములారెడ్డి, ఎంపీవో రామకృష్ణ, హౌసింగ్ ఏఈ ఉదయ్ కిరణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వారాల వేణు, ఇంగువ రమేష్, పాటి నారాయణరెడ్డి, బేబీ పాల్గొన్నారు.



## రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్షించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

సారపాక, ప్రభాతవార్త:



పినపాక నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. శుక్రవారం సారపాక లో రోడ్లు, భవనాల శాఖ (ఆర్‌అండ్‌బీ) అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని రహదారుల ప్రస్తుత పరిస్థితి, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, నిర్మాణంలో ఉన్న రహదారుల పురోగతిపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దెబ్బతిన్న రహదారులకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు, ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి మెరుగుపడితే ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు పాఠశాలలకు చేరుకునేందుకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన రహదారి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పనుల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. రహదారుల అభివృద్ధి విషయంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పదవులకోసం కాదు పనిచేసే వారికే ఓటు వేయండి

**మరోసారి ఎమ్మెల్సీ బరిలో అశోక్ సార్**

**గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలితాలు తారుమారు చేసిన పాలకూరి అశోక్**

**ఈసారి ఎన్నికల్లో విజయం నాదేనని ధీమా విలేకరుల సమావేశంలో వరంగల్ ఖమ్మంనల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ సార్**




**ఖమ్మం అక్టోబర్ 9 ప్రభాత వార్త :**

పదవులకోసం కాదు పనిచేసే వారికే ఓటు వేయాలని, ఈసారి ఎన్నికల్లో విజయం నాదేనని వరంగల్ ఖమ్మంనల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ సార్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొంతమంది రాత్రికి రాత్రే ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పుట్టుక వస్తున్నారని, అటువంటి తగిన గుణపాఠం చెప్పాలని, నిత్యం జనం కోసం పనిచేసే వారికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత 12 సంవత్సరాలుగా నిరుద్యోగులకు నిధులు లేవు, నియామకాలు లేవు. ఇంటికో ఉద్యోగం లేదు, ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు లేవు. ఊకదంపుడు ఉపన్యాసాలు, 420 హామీలు తప్ప నిరుద్యోగులకు మిగిలింది శూన్యం అని అన్నారు. ప్రైవేటు ఉద్యోగాల్లో నాన్ లోకల్ కబ్జా అత్తెసరు ప్రభుత్వ ఉద్యోగాలు తెలంగాణలో నిరుద్యోగ భారతం. ప్రమాదపుటంచున ప్రభుత్వ విద్య నెలకొని ఉందని అన్నారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 30 వేల మొదటి ప్రాధాన్యత ఓటు 90 వేల రెండో ప్రాధాన్యత ఓటు సాధించి బిఆర్ఎస్ ఓడిపోవడానికి తానే కారణమయ్యానని, ప్రధాన పార్టీలకు ముచ్చమటలు పట్టించానని అన్నారు. 90శాతం పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలను కాదని కాంగ్రెస్ పార్టీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి తెలంగాణ పిసిసి రెడ్డి కాంగ్రెస్ గా మారిందని అన్నారు. బిఆర్ఎస్ సైతం ఓసీలకే టికెట్లు కేటాయించడానికి ప్రయత్నం చేస్తుందని అదే జరిగితే ఆ రెండు పార్టీలను, బీసీలు 100 శాతం బొంద పెట్టడం ఖాయమని అన్నారు. ఓట్లు మావి సీట్లు మీవా అని ప్రశ్నించారు. రెండు పార్టీలు హైబ్రిడ్ మొక్కలను తెర మీదకి తెస్తున్నాయని, జన సంబంధం లేని వారు, తెలంగాణ అస్తిత్వం తెలియని వారు, డబ్బుల సంచులతో పోటీ చేయాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం స్థానాలు బీసీలకు కేటాయిస్తామని హామీ ఇచ్చి అసెంబ్లీలో కోర్టుల్లో నాటకలాడి బీసీలను నిండా ముంచిందని, ఇప్పుడు బీసీలకు సీట్లు కేటాయించడానికి అవకాశం ఉన్న ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 10 శాతం కూడా లేని ఓసీలు 70 శాతం అసెంబ్లీని కబ్జా పెట్టారని అన్నారు. గత 15 ఏండ్లుగా నిరుద్యోగుల కోసం, తెలంగాణ సమాజం కోసం పనిచేసానని అటు బిఆర్ ఎస్ ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు 18 కేసులు పెట్టి ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన నిరుద్యోగుల పక్షమే తప్ప ఏ ప్రభుత్వానికి అంట కాగలేదని, ప్రాణాలు ఫణంగా పెట్టి మూడు సార్లు ఆమరణ నిరాహార దీక్షలు చేసానని, లక్షల మందికి తన ఆన్లైన్ పాఠాల ద్వారా తక్కువ ఫీజుతో, ఉచితంగా పాఠాలు భోదించానని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నడి రోడ్డుపై నిలబడి పోలీసుల దిగ్భంధాలు చేధించుకుంటూ, నిత్యం కోర్టు మెట్లు ఎక్కుతు నిలబడి గొంతు ఎత్తానని నిరుద్యోగులు, బిసిలు, ఎస్సి, ఎస్టీ, మైనార్టీలు అండగా నిలబడతారని అన్నారు. ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కేవలం 13 వేల ఉద్యోగాలు ఇచ్చి 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని అబద్ధాలు చెబుతుందని, నిరుద్యోగులను నిండా ముంచిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. రెండు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీని పాతంలోకి తొక్కుతారని విమర్శించారు. తెలంగాణ బిడ్డలకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పన తన ఎన్నికల నినాదంని ప్రకటించారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాల ప్రకటన ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. పవర్ సెక్టార్ లో 5300 ఉద్యోగాలతో ఆర్థిక శాఖ ఆమోదం పొందిన ఇంతవరకు నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. 25 వేల ఉద్యోగాలతో మెగా డిఎస్సిని ఉద్యోగ క్యాలెండర్లో ప్రకటించినా ఇప్పటివరకు దిక్కు లేదన్నారు. సర్కారు బడిని బాగు చేస్తామని రేవంత్ రెడ్డి ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఏమీ లేదన్నారు. 33 జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చాలని డిమాండ్ చేశారు. పేరుకే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, తెలంగాణ అస్తిత్వంను ఆంధ్రుల గుప్పెట్లో పెట్టారని భౌగోళిక తెలంగాణ తప్ప సామాజిక తెలంగాణ సాధ్యం కాలేదని, తెలంగాణ ఉన్నత కులాల చేతిలో బందీ అయ్యిందని, ఎస్సీ ఎస్టీ, బిసి వర్గాల్లో చైతన్యం ఓటు రూపంలో వచ్చినప్పుడే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలందరూ ఐక్యమైనప్పుడే మనకు న్యాయం జరుగుతుంది. ఈ ఊడిగం ఇంకా ఎన్నాళ్లు అని ప్రశ్నించారు. మేమెంతో మాకంత నినాదంతో చేతులు బిగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు కె వి గౌడ్, బీసీ ఉద్యమ నేత నాగరాజు, నంగారభేరి అధ్యక్షులు బానోతు భద్రు నాయక్, ప్రణీత్ పటేల్, చిన్ని కృష్ణ, జి వెంకటనారాయణ, వివిధ సంఘాల విద్యార్థి నేతలు, సెంట్రల్ లైబ్రరీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఘననివాళులర్పించిన పగడాల నాగరాజు

**రఘునాథపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 9:**



మండల కేంద్రంలోనిపాపటపల్లి గ్రామ వాస్తవ్యురాలు ఆవుల గురమ్మ గారు స్వర్గస్థులయ్యారు. విషయం తెలుసుకున్న ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు పాపటపల్లి గ్రామానికి చేరుకుని, గురమ్మ గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గురమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చెన్నబోయిన సైదులు, నాగండ్ల భద్రయ్య, చావా రామయ్య, సంజీవ్ రావు, గంగుల పుల్లయ్య ,అప్పని శంకర్, పోలుపుయన వెంకటేశ్వర్లు, శిగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎంసీ ఖమ్మంలో సిఐఎస్పి III మెడికల్ ఎడ్యుకేషన్ శిక్షణ

**ఖమ్మంవైద్య విభాగం, అక్టోబర్ 9(ప్రభాత వార్త**

ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల లో శుక్రవారం కర్రీక్యూలుం ఇంప్లీమెంటేషన్ సపోర్ట్ ప్రోగ్రాము –III (సి ఐ ఎస్ పి III) కింద మెడికల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య విద్యలో నూతన కాంపిటీన్సీ బేస్డ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సి బి ఎం ఈ ) విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, బోధనా పద్ధతులను మరింత మెరుగుపరచడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బందికి విద్యార్థులలో క్లినికల్ నైపుణ్యాలు, సమగ్ర బోధన, విద్యార్థి కేంద్రిత అభ్యసనం, మూల్యాంకన పద్ధతులు తదితర అంశాలపై శిక్షణ అందించారు. సి ఐ ఎస్ పి III ముఖ్యంగా ఎం బి బి ఎస్ చివరి దశ విద్యార్థులకు సంబంధించిన సి బి ఎం ఈ అమలులో బోధనా సిబ్బందికి అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందించే కార్యక్రమంగా ఎన్ఎంసీ రూపొందించింది. వైద్య విద్యలో నాణ్యత పెంపునకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు కీలకమని నిర్వాహకులు పేర్కొన్నారు. శిక్షణ ద్వారా పొందిన అంశాలను కళాశాలలో బోధనలో అమలు చేయడం ద్వారా వైద్య విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య, ప్రాక్టికల్ అవగాహన అందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ సుంకర రాజేశ్వరరావు, కో కన్వీనర్ వినీల, సుగుణ, సమత, జి జి హెచ్ సూపరిండెంట్ డాక్టర్ బి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# బాలికల హక్కులకు భరోసా

**బాల్య వివాహాల నిర్మూలనకు పిలుపు**

**అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**




**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**

యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ మరియు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన షీ టీం ఏ హెచ్ టి యు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆడపిల్ల అంటే కుటుంబానికి వెలుగు సమాజానికి బలం దేశ భవిష్యత్తుకు పునాది అని ఒక బాలికకు విద్యను అందిస్తే ఒక కుటుంబానికి వెలిగినట్లేనని అది దేశ అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు కానీ నేటికీ అనేక ప్రాంతాల్లో బాలికలు బాల్యవివాహాలు బాల కార్మికత్వం లింగ వివక్ష పోషకాహార లోపం మరియు విద్యకు దూరం అవడం వంటి అనేకరమైన రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇవన్నీ అరికట్టడం మనందరి బాధ్యత అని అన్నారు. బాలికలపై లైంగిక దాడులు నానాటికి పెరుగుతున్నాయని అలాంటి మృగాల పట్ల ప్రమాదంగా ఉండి రాజుల ఎదగాలని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కోరారు. షీ టీం యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ద్వారా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలికలకు మహిళలకు అవగాహన కల్పిస్తూ అండగా ఉంటున్నామని తెలిపారు సమస్య ఏదైనా ఉంటే వెంటనే పోలీస్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ నెంబర్ 112 కి డయల్ చేసి సహాయం పొందాలని కోరారు. ట్రైడ్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా బాల్యవివాహాల నిర్మూలనకు గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా యంత్రాంగంతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు ఈ సంవత్సరం అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాల్యవివాహాలను నిర్మూలించడం బాలికల హక్కుల రక్షణకు పెట్టుబడి పెట్టడం అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. బాలికల హక్కుల పై పెట్టుబడి పెట్టడం అంటే వారి విద్య ఆరోగ్యం పోషకాహారం భద్రత నైపుణ్యాల మరియు సమాన అవకాశాలపై దృష్టి పెట్టడం అని వారి అభిప్రాయాలకు విలువ ఇవ్వడం ద్వారా బాలికల ఆత్మీయ విశ్వాసంతో తమ భవిష్యత్తును నిర్మించుకోగలుగుతారని అన్నారు. అనంతరం బాలికలు ఉపాధ్యాయులు అతిథులు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అందరూ కలిసి బతుకమ్మను పేర్చి బతుకమ్మ సంబరాలను వేడుకగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎయిడ్ సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ ఎస్ టి యు బాధ్యులు భాస్కర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లత షీ టీం కానిస్టేబుల్స్ రుక్మిణి కిరణ్ అధ్యాపకులు ఉపాధ్యాయులు , సభ్యులు రాందాస్ రవీంద్ర బాబు భాస్కర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు




# సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్ శిక్షణ పూరి

**ఆపద సమయంలో ప్రాణాలు కాపాడాలి..**

**సంస్థ ఆస్తులను పరిరక్షించాలి**

**కొత్తగూడెం, అక్టోబర్ 9 ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎస్!!పీసీ విభాగం ఆధ్వర్యంలో వివిధ ఏరియాలకు చెందిన 30 మంది సెక్యూరిటీ సిబ్బందికి నిర్వహించిన 44వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్ శిక్షణ తరగతులు ముగిశాయి. కొత్తగూడెంలోని ఎస్!!పీసీ ట్రైనింగ్ సెంటర్‌లో వారం రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఏరియా సెక్యూరిటీ అధికారి, ట్రైనింగ్ అధికారి ఎం.డి. జాకీర్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధుల్లో ఉన్న ప్రతి యూనిఫాం సిబ్బందికి ప్రథమ



చికిత్స, అగ్నిప్రమాదాల నివారణపై పూర్తి అవగాహన అవసరమన్నారు. ప్రమాద సమయంలో వైద్యుల వద్దకు తీసుకెళ్లేలోపు ప్రథమ చికిత్స అందించి బాధితుల ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. పని ప్రదేశాల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని సమర్థంగా ఎదుర్కొని సింగరేణి ఆస్తులను రక్షి ంచేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందన్నారు. శిక్షణలో భాగంగా సింగరేణి మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నిపుణులతో వివిధ అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. సెక్యూరిటీ సిబ్బంది వృత్తి నైపుణ్యంతోపాటు క్రమశిక్షణ, నీతి నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా సెక్యూరిటీ సిబ్బంది శ్రీజ్యోతి అనాథ వృద్ధుల శరణాలయానికి నిత్యావసర సరుకులు అందజేశారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎన్. మధుసూదన్, జె. వెంకటేష్‌లకు బహుమతులు ప్రదానం చేశారు. ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ డి. నారాయణరెడ్డి వందన సమర్పణ చేయగా, శిక్షణా సిబ్బంది పాల్గొన్నారు.

## జీహెచ్ఎస్ నేతాజీ రామవరంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్ అక్టోబర్ 9 ప్రభాతవార్త :**



జీహెచ్ఎస్ నేతాజీ రామవరం పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినులు, ఉపాధ్యాయినులు సందడి చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల అవగాహన, ప్రకృతి ప్రేమ పెరుగుతాయని ఉపాధ్యాయులు తెలిపారు.

## యాభై ఏళ్ల తరువాత... పూర్వ మిత్రుల అపూర్వ సమ్మేళనం

**వారు చదివిన ఉన్నత పాఠశాలకు 25000రూపాయల విరాళం**

**చంద్రుగొండ ప్రభాతవార్త**



వారి వయసు 60ఏళ్ల పైమాటే...... చంద్రుగొండ ఉన్నత పాఠశాలలో 197677వ సంవత్సరం పదో తరగతి చదువుకున్నారు.50 ఏళ్ల తరువాత స్నేహితులు అందరూ కలుసుకున్నారు.అప్పటి తమ గురువులను,మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు.తెలుగు మాస్టారు సత్తెనపల్లి నరసింహ చారి గారితో మళ్ళీ తెలుగు పాఠం చెప్పించుకున్నారు.విద్యార్థులుగా మారి శ్రద్ధగా విన్నారు.అనంతరం తెలుగు మాస్టారు నరసింహాచారిని సత్కరించుకున్నారు. తమ పూర్వ మిత్రులు అందరిని అభినందించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తమ వంతు సహాయంగా 25000 రూపాయలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పల్ రెడ్డికి అందచేశారు.పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి బి.మధుసూదనరాజు, బి.వెంకటేశ్వర్లు,తాళ్లూరి మధుసూదన రావు సారథ్యం వహించగా... జానకిరాములు, శ్యామల, కళావతి, తులసమ్మ, అరుణ,లక్ష్మీ ్మ,నీరజ, జ్యోతి,కుక్కడపు రాంబాబు, పిచ్చయ్య, ఆంజనేయశాస్త్రి,వెంకన్నశాస్త్రి,అంజయ్య, ఏశావు, ముస్తఫా, రమాదేవి,సైదులు,తదితరులు పాల్గొన్నారు..

## పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

**మాజీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు**



**పాల్వంచ టౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కుకు అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తమ పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో వినిపించేందుకు ఓటు నమోదు ఎంతో ముఖ్యమన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అర్హులైన పట్టభద్రుల ఓట్ల నమోదుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఆశయాలను ప్రతిబింబించేలా కాంగ్రెస్ అభ్యర్థిని ఎన్నుకోవాలని కోరారు.

## పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు వెంటనే చెల్లించాలి

**చంద్రుగొండ, ప్రభాతవార్త**



చంద్రుగొండ మండల కేంద్రంలోని శుక్రవారం తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల ద్వితీయ జిల్లా కార్యవర్గ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న నాలుగు కరువు భత్యాల (డీఏ)ను వెంటనే చెల్లించాలని, ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని జిల్లా అధ్యక్షులు వెస్లీ తో పాటు పలువురు పలువురు నాయకులు డిమాండ్ చేశారు. అలాగే రూ.398 వేతనంపై పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఈ.జి.ఆర్. వెస్లీ, కార్యదర్శి ఎం. కోటేశ్వరరావు, కోశాధికారి జి. వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.సి.ఎస్. చౌదరి పాల్గొన్నారు.అశ్వారావుపేట, భద్రాచలం, చుంచుపల్లి, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, బూర్గంపాడు, మణుగూరు, ఎల్.డి.పల్లి, దమ్మపేట, చంద్రుగొండ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు ఈ జిల్లా కార్యవర్గ సమావేశానికి హాజరయ్యారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించి పలు అంశాలపై సమావేశంలో చర్చించారు.

## చావులోనూ ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపిన నరసింహారావు

**రోడ్డు ప్రమాదంలో మృతి..**

**విషాదంలోనూ కుటుంబ సభ్యుల గొప్ప నిర్ణయం**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:**



ఆ కుటుంబంలో తీరని విషాదం అలుముకుంది.. అయినవారిని కోల్పోయిన బాధలోనూ మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపాలన్న గొప్ప నిర్ణయం తీసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్ 11వ డివిజన్ పాత కొత్తగూడెం సుతారిబస్తీకి చెందిన దొప్ప నరసింహారావు (58) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుతూ నేత్రదానానికి ముందుకొచ్చారు. మృతుడి నేత్రాలను డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి దానం చేశారు. కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, ఐ బ్యాంక్ కొత్తగూడెం టెక్నీషియన్ విష్ణు నేత్రాలను సేకరించారు. తమ కుటుంబ సభ్యుడిని కోల్పోయిన దుఃఖంలోనూ ఇతరులకు చూపునిచ్చేలా ముందుకొచ్చిన నరసింహారావు కుటుంబ సభ్యుల నిర్ణయాన్ని పలువురు అభినందించారు. నేత్రదానం ద్వారా మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపవచ్చని, ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలని నేత్రనిధి ప్రతినిధులు కోరారు.

## ప్రతిభ విద్యాలయంలో కులమతాలకు అతీతంగా బతుకమ్మ సంబరాలు

**చంద్రుగొండ ప్రభాతవార్త**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కులమతాలకు అతీతంగా ప్రతిభ విద్యాలయంలో పాఠశాల యాజమాన్యం శుక్రవారం ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడిపాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మలోత్ భోజ్యా నాయక్ ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడుతూ వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మలోత్ భోజ్యా నాయక్ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, తెలంగాణ



సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసేలా ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, ఐకమత్యం, సోదరభావం, పరస్పర గౌరవం వంటి విలువలను అలవర్చడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, సమాజంలోని ప్రజలందరినీ ప్రేమాభిమానాలతో కలిపే వారధులుగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా సామాజిక ఐక్యతను చాటుతూ, తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలను నిర్వహించిన ప్రతిభ విద్యాలయ పాఠశాల యాజమాన్యానికి మలోత్ భోజ్య నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**పలువురు నాయకులు హాజరు**

ఈ కార్యక్రమంలో చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, సర్పంచ్ రుక్మిణి, ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ, 3వ వార్డు సభ్యులు ఎస్.కె. ఇమ్రాన్, మండల మైనారిటీ అధ్యక్షులు ఎస్.కె. అన్వర్, మండల మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, మైనారిటీ నాయకులు షబ్బీర్, ఎస్.కె. వసీం పాషా, కడియాల పుల్లయ్య, మనోహర్, హరీష్, నాగులమీర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, కులమతాలకు అతీతంగా ఐక్యతను చాటిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు బి ఆర్ ఎస్ శ్రీకారం

**కుటుంబ సభ్యుల వివరాలు నమోదుతో గ్రాడ్యుయేట్ ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ ప్రారంభం**
**గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై మండల కమిటీ ప్రత్యేక దృష్టి**
**అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ ఓటర్లుగా నమోదు కావాలి**





**ఎర్రుపాలెం, అక్టోబర్ 9, ప్రభాతవార్త.**

వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా బీఆర్ఎస్ మండల కమిటీ సభ్యులు ఓటర్ల నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎర్రుపాలెం సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ కళాశాల నందు లెక్చరర్ లకు మరియు ప్రజ్ఞ స్కూలు ఉపాధ్యాయులకు మరియు ప్రతిభ స్కూల్ ఉపాధ్యాయులకు ఫ్లా18అందజేశారు .అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని పార్టీ నాయకులు, ఓటర్లకు. సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియపై గ్రాడ్యుయేట్లకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన సహకారం అందించుతామని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు కీలకమైనందున అర్హులైన పట్టభద్రులందరి వివరాలను సేకరించి నమోదు చేయించే దిశగా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలని మండల కమిటీ సభ్యులు సూచించారు. ఎర్రుపాలెం మండలం లోని ఉన్న గ్రాడ్యుయేట్లను సంప్రదించి, నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. ఇటీవల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా గ్రాడ్యుయేట్ ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్‌పై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నేపథ్యంలో మండల కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గడువు లోపు గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టి, అర్హులైన వారందరి వివరాలను నమోదు చేయించాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా టీం ఈ ఎన్‌రోల్మెంట్ డ్రైవ్‌లో చురుగ్గా పాల్గొని, అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్‌తో దరఖాస్తు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు శ్రీపాలిశెట్టి తిరుపతిరావు గారు గద్దల శ్రీనివాసరావు షేక్ బాబు సా సుభాని మరియు నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు

# రైతులు,ప్రభుత్వ సమష్టి కృషితోనే సంచికి రూ.22 చెల్లించారు

**మొక్కజొన్న సంచుల చెల్లింపుల్లో పారదర్శకత సహకరించిన మంత్రులకు ధన్యవాదాలు**
**30 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో నేరుగా జమ పట్ల హర్షం**
**సొసైటీ చైర్మన్ మాదినేని**



**బోనకల్, ప్రభాతవార్త:**

రైతులందరి సహకారం, సమిష్టి బాధ్యతతోనే సహకార సంఘాన్ని పరిరక్షించి మరింత బలోపేతం చేయడం సాధ్యమవుతుందని లక్ష్మీపురం సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రరావు అన్నారు. సహకార సంఘం అనేది ఏ ఒక్క వ్యక్తికో, ఒక వర్గానికో చెందిన వ్యవస్థ కాదని, సభ్యులైన రైతులందరి ఉమ్మడి ఆస్తి అని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు, వ్యవసాయ సేవలు అందించడంతో పాటు వారి ఆర్థిక ప్రయోజనాలను కాపాడటంలో సొసైటీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కొంతమంది రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించకపోవడం వల్ల సొసైటీ ఆర్థిక పరిస్థితిపై ప్రభావం పడటమే కాకుండా, మిగతా రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రతి రైతు బాధ్యతగా వ్యవహరించి పెండింగ్ బకాయిలను చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు న్యాయం జరగాలనే లక్ష్యంతో మొక్కజొన్న సంచుల కొనుగోలు వ్యవహారంలో ఒక్కో సంచికి ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.22 చొప్పున చెల్లింపులు అందేలా సొసైటీ తరఫున పట్టుదలతో కృషి చేసినట్లు చైర్మన్ మాదినేని వీరభద్రరావు వివరించారు. కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభించే సమయంలో ఒక్కో సంచికి రూ.22 చెల్లిస్తామని ప్రభుత్వం తెలిపిన నేపథ్యంలో, ఆ మేరకు లిఖితపూర్వక ఉత్తర్వులు ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరినట్లు పేర్కొన్నారు. అయితే వెంటనే కొనుగోళ్ల ప్రారంభించాలని అధికారులు సూచించడంతో, ప్రభుత్వ హామీపై విశ్వాసంతో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందడుగు వేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో సుమారు రూ.50 లక్షల విలువైన సామగ్రికి సంబంధించి దాదాపు 2.30 లక్షల సంచులను కొనుగోలు చేసి ప్రభుత్వానికి సరఫరా చేసినట్లు వెల్లడించారు. అనంతరం ఒక్కో సంచికి రూ.15 లేదా రూ.20 మాత్రమే చెల్లింపులు వస్తాయంటూ కొన్ని ప్రచారాలు జరిగాయని, కోర్టు వ్యవహారాల కారణంగా డబ్బులు రావనే వదంతులు కూడా వ్యాపించాయని తెలిపారు. అయితే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో సంచికి రూ.22 చొప్పున చెల్లింపులు అందించాలన్నదే సొసైటీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు సంబంధిత అధికారులతో సంప్రదింపులు కొనసాగించినట్లు చెప్పారు. మొక్కజొన్న సంచులకు సంబంధించిన చెల్లింపులు సొసైటీ వద్ద నిలిచిపోకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలించినట్లు చైర్మన్ తెలిపారు. సుమారు 1,600 మంది రైతులకు సంబంధించిన చెల్లింపుల వివరాలు అందాయని, దాదాపు 2.50 లక్షల సంచులకు సంబంధించి రావాల్సిన మొత్తాలు పూర్తిగా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు తెలిసినంతవరకు ఇప్పటివరకు చెల్లింపుల విషయంలో పెద్దగా ఫిర్యాదులు అందలేదని, మిగిలిన మొత్తాలు కూడా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల్లో సంచికి రూ.15 లేదా రూ.20 మాత్రమే చెల్లిస్తున్నారనే సమాచారం వినిపిస్తున్న నేపథ్యంలో, తమ సొసైటీ పరిధిలో రైతులకు రూ.22 చొప్పున చెల్లింపులు అందేలా చేసిన ప్రయత్నాలను ప్రజలకు తెలియజేయాలని పత్రికా ప్రతినిధులను కోరారు. రైతుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం, సంబంధిత అధికారులు, మంత్రులు సహకరించడం అభినందనీయమని మాదినేని వీరభద్రరావు అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల ప్రయోజనాల కోసం కృషి చేయడం, ఆర్థిక శాఖకు సంబంధించిన సహకారం, స్థానిక ప్రజాప్రతినిధుల తోడ్పాటు ఈ ప్రక్రియలో ఉపయోగపడినట్లు వివరించారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం చెల్లింపులు అందేలా సహకరించిన ప్రభుత్వానికి, మంత్రులకు, అధికారులకు సొసైటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ రైతులకు, ప్రజలకు ప్రయోజనం కలిగించే నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు.

# జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**బోనకల్, ప్రభాతవార్త :**

స్థానిక జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంతోటి తిరుపత రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లింగంలేని నళిని శ్రీ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో బతుకమ్మ పండుగ పెద్దదని భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరు ఆచరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో అలరించారు వీరితోపాటు అధ్యాపకులు అందరూ కూడా బతుకమ్మ సంబరాలలో పాల్గొని పిల్లలను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో అధ్యాపకులు జోనతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ, యశోద, శాంతి ప్రియ, లైబ్రరీన్ మోహన్, యుడిసి మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.




# ప్రశాంతంగా కొనసాగిన ఆర్టీసీ ఎన్నికలు

**రాష్ట్రస్థాయిలో ఎన్ ఎం యు ఈ యు కూటమి**
**రీజియన్ లో టీఎంయూఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధిక్యం**
**బందోబస్తు పర్యవేక్షించిన ఏసిపి సారంగపాణి**



**మధిర అక్టోబర్ 9 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలు ప్రశాంతంగా ముగిశాయి. మధిర ఆర్టీసీ డిపో



పరిధిలో జరిగిన పోలింగ్లో 188 మంది ఓటర్లకు గాను 185 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం వరకే పోలింగ్ ప్రక్రియ పూర్తయినప్పటికీ నిబంధనల మేరకు సాయంత్రం 6 గంటల తర్వాత ఎన్నికల నిర్వహణ అధికారి ఓ రమేష్ నేతృత్వంలో సిబ్బంది ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించారు. రాష్ట్రస్థాయి గుర్తింపు సంఘం ఎన్నికలకు సంబంధించి ఎన్ ఎం యు ఎంప్లాయిస్ యూనియన్ కూటమి 92 ఓట్లను, ఎస్డబ్ల్యూఎఫ్ టీఎంయూ కూటమి 91 ఓట్లను సాధించాయి. రెండు ఓట్లు చల్లనివిగా గుర్తించారు. ఇదే క్రమంలో రీజనల్ గుర్తింపు సంఘానికి జరిగిన పోలింగ్ ప్రక్రియలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ టీఎంయూ కూటమి 102 ఓట్లను ఎన్ఎంయు ఎంప్లాయిస్ యూనియన్ కూటమి 79 ఓట్లను సాధించాయి. బహుజన ఎంప్లాయిస్ యూనియన్ రెండు ఓట్లను బిజెపి అనుబంధం సంఘం ఒక ఓటును సాధించాయి. చెల్లని ఓటు 1 గా గుర్తించారు

- **వామపక్ష పార్టీలసంబరాలు:**

ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో కూటములు వేరైనప్పటికీ వామపక్ష పార్టీలైన సిపిఐ సిపిఎం బలపరిచిన కూటములు ఆధిక్యత ప్రదర్శించడంతో రెండు శిబిరాల్లో కార్మికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలు వెలుబడిన వెంటనే పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పదేళ్ల తర్వాత గుర్తింపు ఎన్నికలు ఆర్టీసీ సంస్థలో గుర్తింపు సంఘాన్ని తిరిగి కార్మికుల కోసం పోరాడేందుకు పదేళ్ల తర్వాత అవకాశం లభించిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో తమ పార్టీ అనుబంధ యూనియన్ కూటమి గుర్తింపు కార్మిక సంఘం గా నిలుస్తుందని తద్వారా కార్మికులకు సంక్షేమానికి హక్కుల పరిరక్షణకు సంస్థ పురోభివృద్ధికి ప్రయోజనం జరిగేలా కార్యచరణ కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.

**పర్యవేక్షించిన ఏసిపి మధిర సీఐ**

ఆర్టీసీ డిపోలో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేలా ఏసిపి సూచనలతో మధిర టౌన్ సిఐ దోమల రమేష్ ఎస్సై నవిత బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో ఏసిపి సారంగపాణి డిపో వద్దకు వచ్చి పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఎటువంటి ఉద్రేకపూరిత పరిస్థితులకు అవకాశం లేకుండా కార్మిక సంఘాల నాయకులు కార్మికులు సంయమనం పాటించాలని ఆయన కోరారు.



## పౌర సరఫరాల శాఖలో..
# అవినీతి తిమింగలం..!

**మహబూబాబాద్, సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ జిల్లా మేనేజర్ (టెక్నికల్) నరసింహారావు**

**పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు**

**ఏకకాలంలో 7 చోట్ల ఏసీబీ అధికారుల సోదాలు**

**9.5 కోట్ల అక్రమ ఆస్తులు గుర్తింపు**

**ఏసీబీ డీఎస్పీ వై రమేష్**



**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**

పౌర సరఫరాల శాఖలో ఓ అవినీతి తిమింగలం ఆస్తుల చిట్టాను ఏసీబీ అధికారులు బట్టబయలు చేశారు శుక్రవారం ఖమ్మం సూర్యాపేట తదితర ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేసి సివిల్ సప్లై మేనేజర్ నరసింహారావు పై అధికారులు కేసు నమోదు చేశారు. తన సర్వీసు కాలంలో అవినీతి పద్ధతులు మరియు అక్రమ మార్గాల ద్వారా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో, ప్రస్తుతం మహబూబాబాద్‌లో జిల్లా మేనేజర్ (టిదీవీ)గా పనిచేస్తూ, గతంలో ఖమ్మం కలెక్టరేట్‌లో పనిచేసిన పౌర సరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ (టెక్నికల్) శ్రీ వి. నరసింహారావుపై తెలంగాణ అవినీతి నిరోధక బ్యూరో (ఏసీబీ ) ఆదాయానికి మించిన ఆస్తుల (డి ఏ ) కేసును నమోదు చేసారు. సివిల్ సప్లై మేనేజర్( టెక్నికల్) నరసింహారావు , అతని బంధువులు మరియు సహచరులకు సంబంధించిన 7 ప్రదేశాలలో శుక్రవారం ప్రాథమిక సోదాలు నిర్వహించారు. సోదాల సమయంలో, అనేక స్థిర మరియు చర ఆస్తులను గుర్తించడం జరిగిందని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు. ఏసీబీ అధికారులు గుర్తించిన వివరాలు ప్రకారం ఆస్తి వివరాల

స్థిరాస్తులు:

ఖాళీ స్థలాలు: ఖమ్మం జిల్లా, బల్లేపల్లి, రఘునాథపాలెం మరియు వెలుగుమట్ల వద్ద నరసింహారావు మరియు అతని భార్య పేర్ల మీద ఉన్న మొత్తం 1,230.16 చదరపు గజాల విస్తీర్ణం గల ఐదు ఖాళీ స్థలాలు. ఈ పత్రాల,రిజిస్ట్రేషన్ల మొత్తం విలువ రూ. 30,72,000/.

వ్యవసాయ భూములు:



సూర్యాపేట జిల్లా, మోతే మండలం, కల్మల చెరువు (సుమారు 1.08 ఎకరాలు), సిరికొండ (21.3 ఎకరాలు) మరియు నామవరం (ఒక్కొక్కటి 5.31 ఎకరాలు) లలో నరసింహారావు, అతని మామ పేర్ల మీద ఉన్న వ్యవసాయ భూములు. నమోదైన పత్రం,రిజిస్ట్రేషన్ విలువ మొత్తం రూ. 1,17,01,895/. సిరికొండ భూమికి, నమోదైన విలువ రూ. 76,00,000/ మరియు ఒప్పంద విలువ రూ. 6,54,75,000/. నామవరంలోని రెండు భూములలో ఒక్కొక్కదానికి, పత్రం విలువ రూ. 19,25,000/ మరియు ఒప్పంద విలువ రూ. 1,92,50,000/.

ఆర్.సి.సి. భవనాలు/ఇళ్ళు:




1. ఖమ్మం, కవిరాజ్ నగర్‌లోని ఒక జి+2 ఆర్.సి.సి. భవనం మరియు 2. ఒక జి+4 ఆర్.సి.సి. భవనం, మరియు 3. ఎల్.బి. నగర్, బైరార్నాల్‌గూడ, సాగర్ ఎన్‌క్లేవ్‌లోని గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తుల ఇల్లు, నరసింహారావు, అతని భార్య మరియు అతని మామగారి పేర్ల మీద ఉన్నాయని ఈ పత్రాల మొత్తం విలువ రూ. 1,58,00,000/ ఉంటుందన్నారు.

వాహనాలు:

హ్యుండాయ్ క్రెటా కారు (రిజిస్ట్రేషన్ నెం. గిబి04ని0699) రూ. 18,49,759/; టీవీఎస్ జూపిటర్ (రిజిస్ట్రేషన్ నెం. గిబి04ని4772) రూ. 1,05,000/ ; మరియు హోండా యాక్టివా 4బి (రిజిస్ట్రేషన్ నెం. గిళీ04నిళీ2517) రూ. 50,000/., గృహోపకరణాలు: రూ. 33,48,400/. బంగారం మరియు వెండి ఆభరణాలు: సుమారు 360.97 గ్రాముల బంగారం మరియు సుమారు 331.58 గ్రాముల వెండి; మొత్తం విలువ రూ. 9,39,321/

నగదు: నరసింహారావు నివాసం నుండి రూ. 15,600/ స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.

పత్రాల విలువ ప్రకారం, ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల మొత్తం విలువ సుమారుగా రూ. 9,41,06,975/ (తొమ్మిది కోట్ల నలభై ఒక్క లక్షల ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే). పైన పేర్కొన్న స్థిరాస్తుల మార్కెట్ విలువ వాటి పత్రం/రిజిస్ట్రేషన్ విలువ కంటే చాలా ఎక్కువగా ఉంటుందని అంచనా. అదనపు ఆస్తులకు సంబంధించి తదుపరి ధృవీకరణ కొనసాగుతోందని పేర్కొన్నారు.

గుర్తించిన ఆస్తులకు సంబంధించిన యాజమాన్యం, సముపార్జన మూలం, లావాదేవీల స్వభావం మరియు నిధుల మూలం తదుపరి ధృవీకరణ మరియు దర్యాప్తుకు లోబడి ఉంటాయని ఒక రైస్ మిల్లును కూడా బినామీ పేరుతో కొనుగోలు చేసినట్లు అనుమానిస్తున్నారు,

**అవినీతి అధికారుల సమాచారం అందించండి.**

**ఏసిబి డిఎస్పి వైరమేష్.**

**సెల్ ఫోన్ నంబర్ 1064 (టోల్ ఫ్రీ నంబర్):**




ఏదైనా ప్రభుత్వ అధికారి లంచం డిమాండ్ చేసిన సందర్భంలో, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం కోసం ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్, అనగా 1064ను సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఏసీబీ తెలంగాణను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (తెలంగాణ ఏసీబీ), మాజీ/పూర్వపు ట్విట్టర్ (!!తెలంగాణ ఏసీబీ) ద్వారా కూడా సంప్రదించవచ్చు. తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి వీలుగా, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ఏసీబీ క్యూఆర్ కోడ్ ప్రదర్శించ బడుతుందని బాధితుడు,ఫిర్యాదుదారుడి పేరు, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.

# విలాసాల కోసం.. విద్యార్థులకు పంగనామాలు

**బాధ్యత మరిచిన బడిపంతులు..**

**వ్యాపారాలే ప్రథమ కర్తవ్యంగా విధులు..**

**కమిషన్ లెక్కల్లో బిజీ అయిన వైనం..**

**స్వలాభమే పరమావధిగా పనులు..**

**విద్యా వ్యవస్థను దిగజారుస్తున్న పరిస్థితులు...**




**ఇల్లందు, అక్టోబర్ 09, ప్రభాతవార్త:**

దేశ భవిష్యత్తుకు భావి భారత పౌరులను తయారు చేయాల్సిన ఉపాధ్యాయులు తప్పుదోవ పడుతున్నారు.. పాలకుల నిరక్ష్యం మూలంగా ఇప్పటికే విద్య వ్యాపార మయమైంది.. ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని చెబుతున్న పాలకులు ఉపాధ్యాయుల పనితీరు పట్ల పర్యవేక్షణ కరువైందనే విమర్శలు లేకపోలేదు.. దీంతో కొంతమంది ఉపాధ్యాయులు వ్యక్తిగత వ్యాపారాల్లో, అక్రమ మార్గాల్లో నిబంధనలకు విరుద్ధంగా చెలరేగిపోతున్నారు.. ఈ తరుణంలో విద్యావ్యవస్థను కాపాడాల్సిన గురుతర బాధ్యత ఎవరిపై ఉందనేది ప్రశ్నార్థకంగా మారిపోతున్నది.. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఉన్నత చదువులు చదవాలంటే గగనమైన ఈ పరిస్థితుల్లో కనీస విద్య కూడా కొనసాగించలేని పరిస్థితులు నెలకొంటున్నాయి..నవ సమాజాన్ని నిర్మించాల్సిన ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత విలాసాల కోసం కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థులకు పంగనామాలు పెడుతున్న వైనం కలవర పెడుతుంది.. బాధ్యతలు మరిచిన బడిపంతులు బరితెగించి వ్యాపారాలకు దిగుతున్నారు.. ఉదయం లేచినప్పటి నుండి రాత్రి వరకు తను నిర్వహిస్తున్న వ్యాపారాలకు సంబంధించిన కమిషన్ లెక్కలే తప్ప విద్యార్థుల బాగోగులు పట్టించుకోని పరిస్థితులు నెలకొన్నాయి.. దీంతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారే పరిస్థితిలో దాపురించాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు..

విద్యార్థులకు అక్షరజ్ఞానం అందించడమే కాదు.. వారిలో మానవీయ విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, నిజాయితీ వంటి లక్షణాలను పెంపొందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత. ఒక గురువు చెప్పే మాట కంటే ఆయన ఆచరణే విద్యార్థిపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. అందుకే ఉపాధ్యాయ వృత్తికి సమాజంలో ప్రత్యేక గౌరవం ఉంది. అయితే కొందరు ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తే.. అది కేవలం వ్యక్తిగత వ్యవహారంగా కాకుండా విద్యా వ్యవస్థపై ప్రభావం చూపే అంశంగా మారుతుంది.

**పాఠశాల సమయం.. విద్యార్థుల కోసమే ఉండాలి!**

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడికి విద్యార్థుల చదువులు, వారి సందేహాల నివృత్తి, బోధనా ప్రమాణాల పెంపు ప్రధాన కర్తవ్యాలు. అలాంటి విధి సమయంలో ఇతర ప్రైవేట్ కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వస్తే వాటిపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. పాఠశాల సమయం వ్యక్తిగత ఆర్థిక లావాదేవీలకు వేదిక కాకూడదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**వేస్టేజ్ నుంచి రియల్ ఎస్టేట్ వరకు.. ఆరోపణల పరంపర!**

సదరు ఉపాధ్యాయుడిపై వేస్టేజ్, రియల్ ఎస్టేట్, చిట్టీలు, బీమా, ఎరువుల వ్యాపారం తదితర వ్యవహారాల్లో సంబంధాలు ఉన్నాయంటూ స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్లాట్ల అమ్మకాలు, ఇళ్ల కొనుగోలు–అమ్మకాల వ్యవహారాల్లోనూ కమిషన్ కోసం మధ్యవర్తిత్వం చేస్తున్నారనే ప్రచారం ఉంది. అయితే ఇవన్నీ ప్రస్తుతం ఆరోపణల స్థాయిలోనే ఉన్నందున సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది.

**భార్య పేరుతో ఏజెన్సీ.. వ్యవహారాలపై అనుమానాలెందుకు?**

తన భార్య ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని, తాను ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం లేదని సదరు ఉపాధ్యాయుడు చెబుతున్నట్లు సమాచారం. అయితే పాఠశాల విధులకు, వ్యక్తిగత వ్యాపార సంబంధాలకు మధ్య ఏదైనా సంబంధం ఉందా? ప్రభుత్వ ఉద్యోగి హోదా లేదా పరిచయాలను వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగిస్తున్నారా? అన్న అంశాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**తల్లిదండ్రుల నమ్మకం.. వ్యాపార ప్రయోజనాలకు వాడకూడదు!**

విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను తమ పిల్లల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా భావిస్తారు. ఆ నమ్మకాన్ని ఏ రూపంలోనైనా వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు నిజమైతే అది ఆలోచించాల్సిన విషయమే. పాఠశాల అనేది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే వేదిక తప్ప.. వ్యక్తిగత వ్యాపార సంబంధాలను పెంచుకునే వేదిక కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సి ఉంది.

**గురువు ఆచరణే విద్యార్థికి పెద్ద పాఠం!**

విద్యార్థులకు నిజాయితీ గురించి బోధిస్తూ.. ఉపాధ్యాయుడే ఆ విలువలకు భిన్నంగా వ్యవహరిస్తే పిల్లల్లో గందరగోళం ఏర్పడే అవకాశం ఉంది. అందుకే ఉపాధ్యాయుడు బోధించే పాఠంతో పాటు ఆయన ప్రవర్తన కూడా విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలి. ఒక మంచి గురువు ఒక విద్యార్థి జీవితాన్నే కాదు.. ఒక కుటుంబాన్ని, చివరికి ఒక సమాజాన్ని మార్చగలడు.

**స్వలాభం కంటే.. విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం!**

ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తి ప్రజల నమ్మకంతో కూడుకున్న బాధ్యత. జీతం తీసుకునే ఉద్యోగం మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేసే అవకాశంగా కూడా దాన్ని చూడాల్సిన అవసరం ఉంది. వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాలు, కమిషన్ వ్యవహారాలు, వ్యాపార సంబంధాల కంటే విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందే.

**కొంతమంది తీరు.. నిజాయితీగా పనిచేసే గురువులకు ఇబ్బంది!**

రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. వారి కృషి ప్రశంసనీయం. అయితే కొద్దిమందిపై వచ్చే ఇలాంటి ఆరోపణలు మొత్తం ఉపాధ్యాయ సమాజంపైనే అనుమానాలు కలిగించే ప్రమాదం ఉంది. అందుకే ఆరోపణలు నిజమైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం.. నిజాయితీగా పనిచేసే ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడడం రెండూ సమానంగా అవసరం.

**విద్యార్థుల ఆర్థిక భవిష్యత్తుతో ఆటలొద్దు!**

విద్యార్థులు, తల్లిదండ్రులు విద్య కోసం పాఠశాలకు వస్తారు. వారి అవసరాలు, ఆర్థిక పరిస్థితులు, కుటుంబ సమస్యలు ఉపాధ్యాయులకు తెలిసే అవకాశం ఉంటుంది. అలాంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎలాంటి ఆర్థిక లావాదేవీలకు ఉపయోగించకుండా ఉండటం వృత్తిపరమైన బాధ్యత. విద్యార్థుల భవిష్యత్తు ఏ వ్యక్తిగత వ్యాపార ప్రయోజనాలకు బలికాకుండా అధికారులు పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉంది.

**అధికారుల పర్యవేక్షణ అవసరం**

సదరు ఉపాధ్యాయుడిపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు పాఠశాల హాజరు, విధుల నిర్వహణ, పాఠశాల సమయంలో ఇతర కార్యకలాపాలు, విద్యార్థులు–తల్లిదండ్రులతో వ్యాపార సంబంధాలు వంటి అంశాలను నిబంధనల పరిధిలో పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ఆరోపణల్లో వాస్తవం ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని, ఆధారాలు లేకపోతే ఆరోపణలకు తెరదించాలని కోరుతున్నారు.

**బడి వ్యాపార కేంద్రం కాదు.. భావి పౌరులను తీర్చిదిద్దే ఆలయం!**

పాఠశాలలో ప్రతి గంటా ఒక విద్యార్థి భవిష్యత్తును నిర్మించే సమయం. ఆ సమయం వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. పుస్తకం, బోధన, విలువలు, విజ్ఞానం!!ఇవే పాఠశాలకు పునాదులు కావాలి. వ్యక్తిగత వ్యాపారాలు, కమిషన్ లావాదేవీలు పాఠశాల వాతావరణాన్ని ప్రభావితం చేయకుండా స్పష్టమైన పర్యవేక్షణ అవసరం.

**గురువు మారితే.. విద్యార్థి మారతాడు.. విద్యార్థి మారితే సమాజం మారుతుంది!**

నేటి పిల్లలే రేపటి పౌరులు. వారిలో మంచి ఆలోచనలు నాటగలిగే శక్తి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులకూ ఉంది. ఒక గురువు తన వృత్తిని నిజాయితీగా నిర్వర్తిస్తే వందలాది విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురాగలడు. అందుకే ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని కాపాడటం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు.. సామాజిక బాధ్యత కూడా.

**ఆరోపణలు నిజమైతే చర్యలు.. నిరాధారమైతే స్పష్టత!**

ఈ వ్యవహారంలో ఆరోపణలు వాస్తవమా? లేక వ్యక్తిగత ప్రచారమా? అన్నది విచారణతో తేలాలి. ముందుగానే ఎవరినీ దోషిగా నిర్ధారించడం సరైంది కాదు. అదే సమయంలో తీవ్రమైన ఆరోపణలను అధికారులు విస్మరించడం కూడా సముచితం కాదు. పారదర్శక విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం ద్వారా విద్యార్థుల ప్రయోజనాలు, తల్లిదండ్రుల నమ్మకం, ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠ, ఉపాధ్యాయ వృత్తి గౌరవ నాలుగింటినీ కాపాడే అవకాశం ఉంటుంది.

**వృత్తి గౌరవమే.. గురువు అసలైన సంపద!**

డబ్బు, కమిషన్, వ్యాపార లాభాలు తాత్కాలికం.. కానీ ఒక మంచి ఉపాధ్యాయుడి ద్వారా విద్యార్థుల జీవితాల్లో వచ్చే మార్పు శాశ్వతం. అందుకే ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన వృత్తి గౌరవాన్ని కాపాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శిగా నిలవాలని సమాజం ఆశిస్తోంది.

## ఏదులాపురం మున్సిపాలిటీలో బతుకమ్మ సంబరాలకు సర్వం సిద్ధం!

**తరుణీ హట్‌లో ఏర్పాట్ల పరిశీలన**



**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండగ సంబరాలకు ఏదులాపురం మున్సిపాలిటీలో ఏర్పాట్లు ముమ్మ రమయ్యాయి. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి.. ఆటపాటలతో గౌరమ్మను కొలుస్తూ.. మహిళలు ఉత్సాహంగా జరుపుకొనే ఈ వేడుకల ను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న తరుణీ హట్‌లో ఏర్పాట్లను రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఏదులా పురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డితో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. తొమ్మిది రోజులపాటు సంబరాలు తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బతుకమ్మ పండగకు ప్రత్యేక విశిష్టత ఉందని, ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించి, సంప్రదాయ గీతాలు ఆలపిస్తూ మహిళలు సంబరాలు చేసుకుంటారని దయాకర్ రెడ్డి తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ.. ఐకమత్యాన్ని చాటే ఈ వేడుకలను సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులపాటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 12న మంత్రి పొంగులేటి స్వయంగా వేడుకలకు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. మహిళలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు బతుకమ్మ సంబరాలకు హాజరయ్యే మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపడతామని దయాకర్‌రెడ్డి తెలిపారు. వేడుకల ప్రాంగణంలో అవసరమైన సదుపాయాలు కల్పించి, పండగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఈఎస్‌ఏ గ్రామసభ ఆమోదంతో ఓసీకి ముందడుగు

**ప్రాంత అభివృద్ధికి, హక్కుదారులకు నష్టం జరగనివ్వం**

**ఆర్డీవో మధు స్పష్టీకరణ**

**అటవీ భూమిపై కీలక తీర్మానం**

**ఇల్లందు, అక్టోబర్ 9, ప్రభాతవార్త**



ఇల్లందు ప్రాంత అభివృద్ధికి, భూముల హక్కుదారుల ప్రయోజనాలకు ఎలాంటి నష్టం కలగకుండా నూతన ఓపెన్‌కాస్ట్ గని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్డీవో మధు స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని సిఎస్పీ బస్తీ గ్రామపంచాయతీలో సింగరేణి జవహర్ ఉపరితల గని2కు సంబంధించిన భూ సమస్యపై నిర్వహించిన పీఈఎస్‌ఏ గ్రామసభలో కీలక తీర్మానం ఆమోదం పొందింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బొగ్గుకు పుట్టినిల్లైన ఇల్లందు ప్రాంత మనుగడ కొనసాగాలంటే నూతన ఓసీ ఏర్పాటు అవసరమని పేర్కొన్నారు. గని ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. హక్కుదారులకు నష్టం కలగకుండా రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. సింగరేణి ఇల్లందు ఏరియా జీఎం వీసం కృష్ణ మాట్లాడుతూ ఇల్లందు ఏరియాకు పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అటవీ శాఖకు సంబంధించి 168 హెక్టార్ల భూమి అప్పగింతకు గ్రామసభ తీర్మానం చేసినట్లు వెల్లడించారు. పీఈఎస్‌ఏ చట్టం ప్రాధాన్యం నేపథ్యంలో గ్రామసభలో స్థానిక ప్రజల భాగస్వామ్యం, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. గ్రామసభ తీర్మానం అనంతరం నూతన ఓసీ ఏర్పాటుకు సంబంధించిన తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది. సర్పంచ్ లావణ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తహసీల్దార్ ఖాసీం పాషా, ఎంపీడీవో ధన్‌సింగ్, అటవీ శాఖ అధికారి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి షర్మిల, స్థానిక ప్రజలు, రైతులు, సాగుదారులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఆర్టీసీ డిపోలో ఎస్‌డబ్ల్యూఎఫ్ ఘన విజయం

**317 ఓట్లలో 224 ఓట్లు.. 136 ఓట్ల మెజార్టీ**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఆర్టీసీ డిపో గుర్తింపు ఎన్నికల్లో టీఎంయూ, ఐఎన్‌టీయూసీ తదితర సంఘాల మద్దతుతో సీఐటీయూ అనుబంధ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఐక్య కూటమి ఘన విజయం సాధించింది. మొత్తం 333 ఓట్లకు 317 ఓట్లు పోలవగా, కూటమికి 224 ఓట్లు లభించాయి. సమీప ప్రత్యర్థికి 88 ఓట్లు రావడంతో 136 ఓట్ల మెజార్టీతో విజయం కైవసం చేసుకుంది. ఎన్నికల ఫలితాలతో కార్మికులు డిపో ఆవరణలో సంబరాలు జరుపుకుని విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ కూటమి ఐక్యతే విజయానికి ప్రధాన కారణమన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడతామని తెలిపారు. కార్మికులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు. ర్యాలీలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ బండారు శరత్‌బాబు, ఎర్రంశెట్టి వెంకటరామారావు, సీపీఎం నాయకుడు గడ్డం స్వామి, ఆర్టీసీ యూనియన్ నాయకుడు ప్రతాప్‌తో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.




# పిల్లలను ప్రేమతో ప్రోత్సహించాలి

## మణుగూరు కోర్టు మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త,**

మణుగూరు మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. మణుగూరు మండలం సంతోష్ నగర్ గ్రామంలోని సత్యసాయి ప్రత్యేక అవసరాల చిన్నారుల పాఠశాల, ఎంపీడీవో కార్యాలయ సముదాయంలోని భవిత పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు జరగ్గా ఈ

కార్యక్రమానికి హాజరైన మణుగూరు కోర్టు మేజిస్ట్రేట్, మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ కంబపు సూరిరెడ్డి మాట్లాడుతూ చిన్నారుల మానసిక ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా



వ్యవహరించాలని సూచించారు. ప్రతి చిన్నారిలోనూ ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, ఇతర పిల్లలతో పోల్చకుండా వారి సామర్థ్యాలను గుర్తించి ప్రేమతో ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

చిన్నారులు తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచేలా ఆత్మీయ వాతావరణాన్ని కల్పించాలని, వారి మనోభావాలను గౌరవిస్తూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని తెలిపారు. చిన్నారుల మానసిక ఆరోగ్యం, భావోద్వేగ వికాసానికి కుటుంబ సంబంధాలు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం న్యాయమూర్తి చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు

ఈ కార్యక్రమాల్లో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురు కృష్ణ, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యురాలు వీరంకి పద్మావతి, న్యాయవాది అంకం సర్వేశ్వరరావు, మండల న్యాయసేవాధికార సంస్థ కోఆర్డినేటర్ ఏ. రవీందర్, శ్రీ సత్యసాయి పాఠశాల కరస్పాండెంట్ నాగమణి, భవిత పాఠశాల శిక్షణ ఉపాధ్యాయులు నాగశ్రీ, శ్యాంనాయక్, ప్రణీత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముందస్తు బతుకమ్మ సంబురాలు.

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 09:**

మణుగూరు లోని శ్రీ సత్య భాస్కర మాంటిస్సోరి హైస్కూల్, అరుణోదయ విద్యాలయం, మండలం లోని కూనవరం ప్రాథమికోన్నత పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు శుక్రవారం అత్యంత వైభవంగా







నిర్వహించారు. శ్రీ సత్య భాస్కర మాంటిస్సోరి హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ థామస్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, మహిళల ఐక్యతకు ప్రతీక అని అన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సాంస్కృతిక అవగాహన పెంపొందించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అరుణోదయ విద్యాలయంలో కరస్పాండెంట్ మాదాస్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ, ప్రకృతి సమ్మేళనంతో కూడిన బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

అలాగే కూనవరం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ మాట్లాడుతూ బతుకు నిచ్చే బతుకమ్మ ప్రజల జీవన విధానంలో భాగమని, ప్రకృతితో అనుబంధాన్ని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూనవరం సర్పంచ్ ఎన్నిక శ్వేత మాట్లాడుతూ, పాఠశాలలో సంస్కృతిని ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ వేడుకల్లో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలు, నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దుగునేపల్లిలో ప్రభుత్వ ఇళ్లను తమకు కేటాయించాలి.

**.పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 09.**

మండల పరిధిలోనీ దుగినేపల్లిలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న తమకు ఆ ఇళ్లను ప్రభుత్వం కేటాయించాలని కోరుతూ ఎంపీడీవో సంకీర్త్,తహసీల్దార్ రమేష్‌కు గృహాల్లో నివాసం ఉంటున్న కుటుంబాల సభ్యులు వినతిపత్రాలు అందజేశారు. గత ఐదేళ్లుగా తాము ఇందిరమ్మ గృహాల్లో నివసిస్తున్నప్పటికీ,ఆ ఇళ్లలో ఉండేందుకు తమ వద్ద సరైన ఆధారాలు లేవని వినతిపత్రంలో తెలిపారు.ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొంతమంది తమను బెదిరిస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఎన్నో ఏళ్లుగా ఆ ఇళ్లలో నివాసం ఉంటున్న తమ కుటుంబాల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు అధికారులను కోరారు. ఆ గృహాలలో నివాసం ఉంటున్నప్పటికీ మంచినీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం లేక తీవ్ర





ఇబ్బందులు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి,నిబంధనల ప్రకారం తమకు ఆ గృహాలను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గత ఐదేళ్లుగా ఇళ్లలో నివసిస్తున్న తమకు న్యాయం జరిగేలా అధికారులు స్పందించాలని తమ నివాస పరిస్థితులను పరిశీలించి,అర్హతలను నిర్ధారించి ఇందిరమ్మ గృహాల కేటాయింపుపై తగిన నిర్ణయం తీసుకోవాలని ఎంపీడీవో, తహసీల్దార్‌ను అభ్యర్థించారు. కార్యక్రమంలో భాధిత కుటుంబాలతో పాటు బిజెపి మండల అధ్యక్షుడు దూళిపూడి శివప్రసాద్ పాల్గొన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని అధికారులు తెలియజేశారు.

## ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు :ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్09:**

పినపాక నియోజకవర్గ ప్రజలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన శుక్రవారం మణుగూరులో విలేకరుల తో మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రకృతిని పూజిస్తూ, రంగురంగుల పూలను అందంగా పేర్చి బతుకమ్మను కొలిచే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు నిదర్శనమని తెలిపారు.

అలాగే, దసరా నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని దుర్గమ్మను ప్రార్థించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

## రబీలో వరి, మొక్కజొన్న సాగు చేయవద్దు: మణుగూరు ఏడీఏ



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 09:**

రానున్న రబీ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వరి, మొక్కజొన్న పంటలకు దూరంగా ఉండాలని మణుగూరు ఏడీఏ తాతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలోని సమితిసింగారం గ్రామంలో ఏఓ రాహుల్ రెడ్డి, ఏఈఓలు డా. లక్ష్మణరావు, ఎస్. హారికలతో కలిసి సింగరేణి వ్యర్థజలాలతో సాగువుతున్న వరి పొలాలను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వరి పంట మంచి దశలో ఉందని తెలిపారు. రబీలో తక్కువ నీటితో పండే స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలను మాత్రమే సాగు చేసుకోవాలని రైతులకు సలహా ఇచ్చారు. అలాగే, విత్తన డీలర్లు వరి విత్తనాలను నిల్వ చేయరాదని ఆదేశించారు. రైతులు అధికారుల సూచనల మేరకే పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన కోరారు.

## బయోమెట్రిక్ అప్‌డేట్‌కు 12 చివరి గడువు.

**పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 09.**



పెన్షనర్లకు బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకునేందుకు చివరి అవకాశం కల్పించినట్లు ఎంపీడీఓ సంకీర్త్ తెలిపారు.ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తికాక జూన్,జూలై నెలల నుంచి పెన్షన్ నిలిచిపోయిన వారు, జీవించి ఉన్నట్లయితే సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఆధార్ కార్డు,బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులతో పాటు, వైకల్యం ఉన్నవారు సదరం సర్టిఫికెట్‌ను జతచేసి ఎంపీడీవో కార్యాలయంలో లేఖ సమర్పించాలన్నారు . ఈ ప్రక్రియను పూర్తి చేసుకునేందుకు అక్టోబర్ 12 వరకు మాత్రమే గడువు ఉన్నట్లు ఇకపై గడువు పొడిగింపు ఉండదన్నారు.పెన్షన్ నిలిచిపోయిన అర్హులైన వారు గడువులోగా సంబంధిత కార్యాలయాన్ని సంప్రదించి, అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు.

## ఎక్సలెంట్ లో ఘనంగా బతుకమ్మ, దసరా వేడుకలు

### సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల సందడి. ఆకట్టుకున్న కోలాట ప్రదర్శనలు



**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 09:**
ప్రముఖ విద్యాసంస్థ ఎక్సలెంట్ ఈఎం పాఠశాలలో బతుకమ్మ, దసరా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల రంగవల్లులు, పూలతో అలంకరించడంతో పండుగ శోభ సంతరించుకుంది.విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి అందంగా బతుకమ్మలను పేర్చారు.బతుకమ్మ పాటలకు చప్పట్లు కొడుతూ సంబరాలు జరుపుకోగా,సంప్రదాయ కోలాట ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లెనిన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రకృతిని గౌరవించడం, ఆడపడుచుల ఆత్మీయతను చాటడం ఈ పండుగ ప్రత్యేకత అని పేర్కొన్నారు.దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి, ధర్మ స్థాపనకు ప్రతీక అని వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ,నైతిక విలువలను అలవర్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేయడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపాయి.

## 11న విమలక్క బహుజన బతుకమ్మ సంబరాలు

### వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన నాయకులు.

### వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు



**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 09:**
అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు హైస్కూల్‌లో ఈ నెల 11న నిర్వహించనున్న విమలక్క బహుజన బతుకమ్మ సంబరాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. పీఓడబ్ల్యూ (స్త్రీ విముక్తి) రాష్ట్ర కన్వీనర్ అరుణ,రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోకాళ్ల సమ్మయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బహుజన మహిళల ఆత్మగౌరవం,సామాజిక సమానత్వం,మహిళా విముక్తి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బహుజన బతుకమ్మ సంబరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.మహిళలు,యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య,మల్లెల మడుగు సర్పంచ్ మచ్చ నరసింహారావు,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వర్లు,సీపీఎం నాయకుడు సుధాకర్ రెడ్డి,బీఆర్ఎస్ మండల కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మొండికుంట ఉపసర్పంచ్ శివారెడ్డి, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పెద్దగోని ఆదిలక్ష్మి,తూము రాఘవులు, దంతాల జగదీష్,కోట బిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ నెల 11న మల్లెల మడుగు హైస్కూల్‌లో జరిగే విమలక్క బహుజన బతుకమ్మ సంబరాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

### సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో వేడుకలు



**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 09:**
మండలంలోని మొండికుంట గ్రామ ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో మహిళలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వేడుకలు జరుపుకున్నారు.పూలతో పేర్చిన బతుకమ్మలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో బతుకమ్మ పండుగ వైభవాన్ని చాటుతూ మహిళలు ఐకమత్యంతో పండుగలో పాల్గొని ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయనిలు,అంగన్ వాడి టీచర్ లు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ, విక్రయాలు చేస్తే కఠిన చర్యలు : ఎక్సైజ్ సీఐ

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 09:**





నాటు సారా తయారీ, విక్రయాలు, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మణుగూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ కె.నాగేశ్వరరావు తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గత నెల 3 నుండి ఈ నెల 9 వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో మొత్తం 28 కేసులు నమోదు చేసి, 22 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసుల్లో నిందితుల వద్ద నుండి 98 లీటర్ల నాటు సారా, 40.31 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోగా, నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1,980 లీటర్ల బెల్లం పానకాన్ని క్షేత్రస్థాయిలోనే ధ్వంసం చేశామని అన్నారు.అలాగే సారా రవాణాకు ఉపయోగించిన ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే 13 మందిపై బైండ్ ఓవర్ కేసులు, నిబంధనలు ఉల్లంఘించిన ఒకరిపై బ్రీచ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నాటు సారా తయారీ లేదా అమ్మకాలపై సమాచారం ఉన్నవారు సీఐ (8712658855), ఎస్సై (9398689688) లకి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.




## ముందస్తు బతుకమ్మ సంబరాలు

### సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యం

### గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ కరస్పాండెంట్ బోడ పునియా



**టేకులపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:**
గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ దసరా కార్యక్రమాలను స్కూల్ కరస్పాండెంట్ బోడ పునియా నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ విజయానికి ప్రత్యేకమైన విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో ఉత్సవాలు రంగురంగు పూలతో అలంకరించిన బతుకమ్మలను విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో పండగ శోభను సంతరించుకుందని విద్యతోపాటు సాంస్కృతి సాంప్రదాయాలను కూడా ముఖ్యమైనది గ్రావిటీ స్కూల్ కరస్పాండెంట్ బోడా పుణ్య నాయక్ తెలిపారు

## వాగొడ్డు తండాలో బతుకమ్మ సంబరాలు



**టేకులపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**
వాగొడ్డు తండాలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పారు విద్యార్థులు వివిధ రకాల రంగురంగుల పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో సంబరాలు నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల ఆవరణ తెలంగాణ పూల పండుగ సందడితో కళకళలాడింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రీప్రైమరీ ఉపాధ్యాయురాలు మాలోతు రాణి, ఉపాధ్యాయులు మాలోతు చైతన్య, బాణోతు భానుప్రియతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు బతుకమ్మలను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.

## మొండికుంటలో డ్రైనేజీ కల్వర్టు నిర్మాణ పనుల పరిశీలన

### రూ.లక్ష పంచాయతీ నిధులతో అభివృద్ధి పనులు

### పనుల నాణ్యతపై దృష్టి సారించిన సర్పంచ్ సంధ్య

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 09:**
మొండికుంట గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న డ్రైనేజీ కల్వర్టు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య పరిశీలించారు.( పాదూరి లింగారెడ్డి,అవనిగంటి సమ్మయ్య ఇళ్ల వద్ద పంచాయతీ నిధులతో నిర్మిస్తున్న కల్వర్టు పనుల పురోగతిని ఆమె పరిశీలించి, సంబంధిత వివరాలను తెలుసుకున్నారు.గ్రామ పంచాయతీ నిధుల నుంచి రూ.లక్ష వ్యయంతో ఈ కల్వర్టుల నిర్మాణ పనులు



చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, మురుగునీరు సక్రమంగా ప్రవహించేలా చూడడం, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించడం లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు అవసర మైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతు న్నట్లు సర్పంచ్ సంధ్య తెలిపారు.డ్రైనేజీ సమస్య ల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కల్వర్టుల నిర్మాణం ఉపయోగపడుతుందని పేర్కొ న్నా రు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమా ణాలకు అనుగుణంగా చేపట్టి,నిర్ణీత ప్రమాణా లతో పూర్తి చేయాలని సూచించారు.గ్రామ అభివృద్ధికి పంచాయతీ నిధులను సద్వినియోగం చేస్తూ ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి చేపడతామని ఆమె తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# బతుకమ్మ సంబరాల్లో ఘర్షణ రచ్చ.!

**ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో బయటి విద్యార్థుల హల్‌చల్?**

**విద్యార్థులకు గాయాలు..**

**ఆసుపత్రికి తరలింపు**

**వేడుకల వేళ పోలీసుల గస్తీ ఏదీ?**

**తల్లిదండ్రుల ఆగ్రహం**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు ఘర్షణ వాతావరణానికి వేదికయ్యాయి. కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ముందస్తు బతుకమ్మ వేడుకల



సందర్భంగా కళాశాల విద్యార్థులకు, బయటి కళాశాలలకు చెందిన విద్యార్థులకు మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ ఘటనలో కళాశాలకు చెందిన కొందరు విద్యార్థులు గాయపడటంతో వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వేడుకల సందర్భంగా రక్తపాతం చోటుచేసుకుందంటూ ప్రచారం జరగడం ఆందోళనకు దారితీసింది. విద్యార్థులంతా సంప్రదాయ వస్త్రధారణలో కళాశాలకు వచ్చి బతుకమ్మ ఆటపాటలతో సందడి చేస్తున్న సమయంలో ఘర్షణ చోటుచేసుకోవడంతో వేడుకల ఆనందం కాస్తా ఆందోళనగా మారింది. ప్రభుత్వ కళాశాలలో కార్యక్రమాలు నిర్వహించిన ప్రతిసారీ బయటి విద్యార్థులు వచ్చి గొడవలకు దిగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది తొలిసారి కాదని, ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నా కట్టడి చర్యలు ఏమయ్యాయని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**వేడుకల వేళ భద్రత కల్పించరా.?**

కళాశాలలో ఏదైనా ఉత్సవం నిర్వహించినప్పుడు విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యమివ్వాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని తల్లిదండ్రులు అభిప్రాయపడు తున్నారు. బయట విద్యార్థులు కళాశాల ప్రాంగణంలోకి వచ్చి అల్లర్లు సృష్టించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కొత్తగూడెం టూ టౌన్ పోలీసులు కూడా కళాశాలపై ప్రత్యేక దృష్టి సారించి, వేడుకలు జరిగే సమయాల్లో గస్తీ నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థులు చదువుకునే ప్రాంగణాలు సంబరాలకు వేదిక కావాలి కానీ, ఘర్షణలకు కాదని తల్లిదండ్రులు స్పష్టం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కళాశాల యాజమాన్యం, పోలీసులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.






## విద్యార్థులు బతుకమ్మ, మెహందీ పోటీలు

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 09 ప్రభాతవార్త:



దసరా ఉత్సవాలలో భాగంగా బ్యూటీషియన్ కోర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్థానిక హైస్కూల్‌లో శుక్రవారం మెహందీ, బతుకమ్మ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జూనియర్, సీనియర్ విభాగంలో నిర్వహంచగా జూనియర్ విభాగం నుండి అమీసా ఫాతీమా, దీక్షి త, లీలావతి ప్రధమ ద్వితీయ, తృతీయ బహుమతులు



గెలుచుకోగా సీనియర్ విభాగం నుండి సారిక, నాగ సులోచన, సాయి శివజ్యోతి లు ప్రధమ ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. అనంతరం బతకమ్మలను పేర్చి బతుకమ్మలాడారు. ఈ క్రమంలో హెచఎం పరుచూరి హరిత మాట్లాడుతూ తెలంగాణా పల్లెపల్లెల్లో ప్రకృతి వైభవాన్ని తెలిపే బతుకమ్మలు ఆడటం మంచి సాంప్రదాయమని రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చటం ప్రత్యేకమైన కళ అని అన్నారు. విద్యార్థులకు బ్యూటీషియన్ కోర్సు నిర్వహణలో భాగంగా గోరింటాకు పోటీలు నిర్వహించామని విద్యార్థులలో అంతర్లీనంగా అద్భుత కళలు దాగి ఉన్నాయని వాటిని వెలికి తీసే ప్రయత్నంగానే ఈ పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలపై మంత్రి తుమ్మలకు వినతిపత్రం

దమ్మపేట రూరల్ అక్టోబర్ 9 ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఆయిల్ ఫామ్ అధికారుల కీలక సమావేశంలో తెలంగాణ ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆలపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సి న చర్యలపై మంత్రికి లిఖితపూర్వక వినతిపత్రం అందజేశారు.ఆయిల్ ఫామ్ సాగు చేపడుతున్న రైతులకు మొక్కల పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తెలంగాణను దేశంలోనే ఆయిల్ ఫామ్ సాగులో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలల టన్ను ధర కనీసం రూ.25 వేలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆలపాటి ప్రసాద్ వినతిపత్రంలో కోరారు.

## దమ్మపేట పీఎం శ్రీ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

దమ్మపేట రూరల్ అక్టోబర్ 9 ప్రభాత వార్త :



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను దమ్మపేట పీఎం శ్రీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల బాలికలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ,ఆటపాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. ఉషారాణి, ఉపాధ్యాయ సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేయడంతో పాటు, పండుగల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నాగుపల్లి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

దమ్మపేట రూరల్ అక్టోబర్ 9 ప్రభాతవార్త :



మండల పరిధిలోని నాగుపల్లి పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొని పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.

## ఆర్టీసీ ఎన్నికల్లో ఐక్య కమిటీకి ఐఎన్‌టీయూసీ మద్దతు

**ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు, ప్రజాప్రతినిధుల ప్రచారం**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:

ఆర్టీసీ కార్మికుల ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి , టీఎంయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్, సీఐటీయూ సంఘాలతో కూడిన ఐక్య కమిటీకి ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా మద్దతు ప్రకటించింది. వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఎన్నికల కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారమే ఐక్య కమిటీ లక్ష్యమని రజాక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులతో పాటు డిప్యూటీ మేయర్ లలితకుమారి, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఐక్య కమిటీకి మద్దతు తెలిపిన నాయకులు, ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## ఊట్లపల్లిలో పోషణామాసం కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 09 ప్రభాతవార్త:

అశ్వారావుపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఊట్లపల్లి గ్రామంలో శుక్రవారం పోషణామాసం కార్యక్రామన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గర్భిణీలకు, బాలింతలకు పోషకాహార ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన ఆహారఅలవాట్లుపై అవగాహన కల్పించారు. ప్రతీ రోజూ పోషక విలువలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనకు పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యకరమైన శిశువులకు జన్మనివ్వవచ్చని తెలిపారు. ఈ సందర్భగా గర్భిణీలకు సాముహిక సీమంతాల వేడుకను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి ్మకుమారి, ఐసిడిఎస్ సిడిపిఓ ముత్తమ్మ, సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.



# రానున్న యాసంగి లో వరి కి బదులుగా ఆరుతడి పంటల సాగు చేయండి

## ఏడిప శ్రీనివాస రెడ్డి

**సత్తుపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త**




ఎల్నేను ప్రభావం మూలంగా రానున్న యాసంగి సీజన్లో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలని సత్తుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు వి శ్రీనివాసరెడ్డి రైతులకు సూచించారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోనిఅయ్యగారి పేట గ్రామంలో శుక్రవారం ఆత్మ పథకము లో భాగము గా ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆయిల్ ఫామ్, పంటల సాగు, సమతూల్య ఎరువులు, నీటి యాజమాన్యం,కలుపు నివారణ చర్యలు పై జరిగిన రైతు శిక్షణ కార్యక్రమం లో ఏ డి ఏ పాల్గొని పై విధంగా అన్నారు. ప్రస్తుతం ఎల్నినో నేపద్యం లో లోటు వర్షపాతం , అధిక ఉష్ణోగ్రతలు వలన భూగర్భ జలాలు అడుగంటి పోయే పరిస్థితులు ఉన్నాయని కావున ప్రత్యామ్నాయ ఆరు తడిపంటలసాగుచేయాలని కోరారు.ఈ రైతు శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్న వ్యవసాయ కళాశాల శాస్త్ర వేత్తలు డా కె.నాగాంజలి, డా పి, నీలిమ, డా ఎం,రామ్ ప్రసాద్ లు మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక సాగు పద్ధతులు, వాతావరణ మార్పుల ప్రభావం, పంటల వైవిధ్యీకరణ,ఆరోగ్య పరిరక్షణ, ఆయిల్‌పామ్ సాగు యాజమాన్య పద్ధతులు, వ్యవసాయ శాఖ పథకాలపై రైతులకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య , ఉపాధ్యక్షులు గాదే.చెన్నారావు ,బొంతు వేణు మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు వ్యవసాయ విస్తరణాధికారులు డి నరేష్, కె. ఆశా జ్యోతి, ఎస్, అనూష, ఎం. దీప్తి, రైతులు పాల్గొన్నారు.

# కిష్టారంలో సింగరేణి సహకారంతో అభివృద్ధి పనులు

## రెండు కోట్ల విలువైన పనులు

## ప్రారంభించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త**



సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల కు మౌలిక న ద ు పా య ా ల ు క ల్పి ం చా ల ని లక్ష ్యంతోమండలపరిధిలోని కిష్టారం గ్రామంలో సింగరేణి సౌజన్యంతో రెండు కోట్ల రూపాయలు తో నిర్మించిన అభివృద్ధి పనులను ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శుక్రవారం ప్రారంభించారు. కిష్టారం హైస్కూల్లో రూ21, లక్ష50, వేల రూపాయలతో నిర్మించిన ఆడిటోరియంను, ఇదే పాఠశాలలో 20 లక్షల ఎనభై వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన తరగతి గదులను, 46 లక్షల రూపాయలతో గ్రామంలో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లను, బిసి కాలనీలో, అగ్రికల్చర్ గోడౌన్, 38 లక్షల 27 వేల రూపాయల తోనిర్మించిన కళ్యాణ మండపము, అంబేద్కర్ నగర్, ఎస్సీ కాలనీలో, నిర్మించిన ఆర్ ఓ, ప్లాంట్లను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి సంస్థ వారు సహాయ సహకారాలతో గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సింగరేణి వారు అందిస్తున్న సహకారానికి సంస్థకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముందు ముందు కూడా సింగరేణి ప్రభావిత గ్రామ ప్రాంతాల్లో ప్రజలకు కావలసిన మౌలిక వసతి సదుపా యాలు కల్పించాలని ఈ సందర్భంగా సింగరేణి యాజమా న్యాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వ ు ట్ల రా గ ి వ ు ం ు దయానందు కోరారు. గ్రామంలో అభివృద్ధి పనులకు కోట్లాది



రూపాయలు మంజూరు చేసిన జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారిని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయనందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, స్థానిక సర్పంచ్ నరుకుల్లా రాజేశ్వరి అప్పారావు లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్, కిష్టారం ప్రాజెక్టు అధికారి సునీల్ వర్మ, సివిల్ డిపార్ట్మెంట్ డిప్యూటీ ఎస్ ఈ సంతోష్ కుమార్, వెల్ఫేర్ అధికారి దార కావ్య, ఐ ఎన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షులు బి కోటేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు ఉడత నేను అప్పారావు, నరుకుల్లా అప్పారావు, అధికారులు అనాధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి విద్యార్థులకు స్వచ్ఛ భారత్ పై చిత్రలేఖనం పోటీలు

## హాజరైన బిజెపి రాష్ట్ర

## అధికార ప్రతినిధి నంబూరి

**సత్తుపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాల పాలనా ప్రస్థానాన్ని పురస్కరించుకొని, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి పట్టణంలోని విశ్వశాంతి విద్యానికేతన్ పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ పి నాగేశ్వరరావు కే శైలజ పర్యవేక్షణలో 6, 7 తరగతుల విద్యార్థులకు శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.పట్టణ బీజేపీ అధ్యక్షుడు బానోత్ విజయకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి నంబూరి రామలింగేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబరిచి డి వికిల్ సాక్షి త్ ప్రథమ బహుమతి, కే ప్రదీప్ ద్వితీయ బహుమతి, కె రీనా హర్షిని తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథి నంబూరి చేతుల మీదుగా షీల్డులను అందజేసి అభినందించారు. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం, సామాజిక బాధ్యతను అలవర్చడం, సృజనాత్మకతను ప్రోత్సహించడం ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా జీవిత ప్రస్థానంలో ప్రజాసేవ, సుపరిపాలన, దేశాభివృద్ధి, ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యత కల్పించే కార్యక్రమాలుముఖ్యమైనవని నంబూరి పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన ఆయన పాలనా ప్రస్థానం నుంచి ప్రధానమంత్రిగా దేశానికి నాయకత్వం వహిస్తున్న వరకూ ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పేదల సంక్షేమం, స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శివ నాగ మోనిక, దంత వైద్యులుడాక్టర్ నూతల కంటి పెద్దిరాజు ,వీరబాబు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదలకు ఇళ్ల స్థలాలకు ప్రభుత్వ భూమి పరిశీలించిన డాక్టర్ మట్ట

**సత్తుపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త**



సత్తుపల్లి మండలంలోని సిద్ధారం, గౌరీగూడెం గ్రామాల్లో ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ శుక్రవారం తహసీల్దార్‌పున్నం సత్యనారాయణతో కలిసి ప్రభుత్వభూమిని పరిశీలించారు.సిద్ధారం రెవెన్యూ పరిధిలోని ఏనుగుట్ట భూమిని అర్హులైన నిరుపేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి, అక్కడ ఇళ్లు నిర్మించుకునేందుకు వినియోగించే అవకాశాలపై డాక్టర్ మట్టా దయానంద్ అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఇళ్లు లేని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలాలు అందించి, వారు సొంత ఇంటిని నిర్మించుకోవాలనే కలను సాకారం చేసేందుకు కృషిచేయాలనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మలిరెడ్డి మురళి రెడ్డి ,మట్ట చెన్నారావు , జెడ్పిటిసి పద్మ, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేయండి

## మండలంలో నిరుపేదలకు 310 ఇందిరమ్మ ఇల్లు.

## సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో

**సత్తుపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త**



ఎల్నిన్ ప్రభావం దృష్ట్యా వర్ష బావ పరిస్థితులు వల్ల నీటిని వృధా కాకుండా భూగర్భ జలాలు పెంచే విధంగా కృషి చేయాలని, మిషన్ భగీరథ నీళ్లు సైతం రావడం కష్టంగా ఉందని, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావుప్రజాప్రతినిధులు, అధికారులకు సూచించారు. సత్తుపల్లి మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు సహాయ సహకారాలతో మండలంలో రెండో విడత నిరుపేదలైన కుటుంబాల వారికి 310 ఇందిరమ్మ ఇల్లుమంజూరు చేశారని అర్హులైన పేదలందరికీ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే రేషన్ స్మార్టకార్డులు అర్హులైన వారందరికీ మండలంలో పంపిణీ చేయడం జరుగుతుందని, పింఛన్లు మండలంలో 863 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలన చేసి అర్హులైన వారికి మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావుతెలియజేశారు. మండలంలో అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా మండలంలో 1200 మొక్కలు నాటడం జరిగిందని మండలంలో పాఠశాలలోని విద్యార్థులు అందరికి ఒక జత యూనిఫాం అందించడం జరిగిందని ఎంఈఓ నక్క రాజేశ్వరరావు తెలిపారు. పోషణ మాసంలో భాగంగా గర్భిణీలకు తల్లులకు పిల్లలకు పోషకాహారం గురించి అంగన్వాడి కేంద్రాల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారిని భవిరి శెట్టి సత్యవతి అన్నారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గంగారం వైద్యాధికారి డాక్టర్ రామిశెట్టి అవినాష్, పిఆర్ జేఈ రమేష్, ఎంపీఓ జ్యోష్ణ దేవి, సర్పంచులు పాయం నాగేంద్రబాబు , భీమ్ రెడ్డి అరుణ,పొదిలి మారేశ్వరావు, దొడ్డ రాజేంద్రప్రసాద్, బొడ్డు రోజా లక్ష్మి ్మ, పొట్ట బాబురావు, పలువురు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో భూ రీసర్వే పనులు శరవేగంగా జరుగుతున్నాయి

**జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**నేలకొండపల్లి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**



జిల్లాలో భూ రీసర్వే పనులు శర వేగంగా జరుగుతున్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శుక్రవారం కొంగర గ్రామంలో జరుగుతున్న భూ రీసర్వే పనుల చివర రోజు సర్వే ను ఆయన పరిశీలించారు. సర్వే జరిగిన తీరు, వివాదాలకు సంబంధించిన భూములు ఉన్నాయా, రైతుల నుంచి సహకారం, ఎన్ని రోజులు సర్వే జరిగింది తదితర విషయాలను నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి. రాంప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. తరువాత సర్వే ఏ గ్రామంలో ప్రారంభించనున్నారు, ఎన్ని బృందాలు, విస్తీరణం ఎంత అనే విషయాల పై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో అత్యాధునిక యంత్రాలతో భూముల సర్వే జరుగుతుందన్నారు. రైతులకు ఈ సర్వేతో భూములకు భద్రత ఉంటుందన్నారు. ఎవరికి ఎంత భూమి ఉందో స్పష్టంగా తెలుస్తుందన్నారు. సర్వే పూర్తైయిన గ్రామాలలో రైతులకు నోటీసులు అందించిన తరువాత 60 రోజులలో అభ్యంతరాలు తెలపవచ్చునన్నారు. మ్యాప్ తో కూడిన పట్టా పుస్తకాలను రైతులకు అందించనున్నట్లు తెలిపారు. రైతులు సహకరించటంతో కొంగర గ్రామంలో భూ రీ సర్వే పూర్తయినది అన్నారు. ప్రతీ రైతు సర్వే కు సహకరించాలని ఆయన కోరారు. బుధవారం నుంచి మండలంలోని చందాపురంలో సర్వేకు సంబంధించిన రెండు బృందాలు సర్వే చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

# కూలీలందరికీ ఉపాధి హామీ పనులను వెంటనే కల్పించాలి

**నేలకొండపల్లి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**



గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కూలీలందరికీ ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ పనులు కల్పించి ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే.వి. రామిరెడ్డి డిమాండ్ చేశారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నేలకొండపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కే.వి రామిరెడ్డి మాట్లాడుతూ ఎలినినో ప్రభావంతో వర్షాలు సకాలంలో సరిపడా కురవక అతి తక్కువ విస్తీర్ణంలో రైతులు వరి, పత్తి, మిరప, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేశారన్నారు. తక్కువ సాగు విస్తీర్ణం వలన కూలీలకు అవసరమైన కూలి పనులు సరిపడా లేక కుటుంబం గడవక కూలీలు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. అరకొరగా వేసిన ప్రతి పంట కూడా చీడపీడలతో దిగుబడులు పూర్తిగా తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కొద్దిపాటిగా వేసిన పత్తి తీత పనులు మరో వారం రోజుల్లో పూర్తయితే కూలీలకు వ్యవసాయ కూలి పనులు లేక ఇతర పనుల కోసం సుదూర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి న దుస్థితి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసర ధరల భారం, పిల్లల చదువులు వంటి సమస్యలతో అవస్థలు పడుతున్న కూలీలకు పనులు లేకపోతే కుటుంబ పోషణ భారంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పనులు లేక అవస్థలు పడుతున్న కూలీలందరికీ ఏడాదికి 200 రోజులపాటు ఉపాధి హామీ పనులు కల్పించి రోజువారి కూలి రూ.600 లు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేక అవస్థలు పడుతున్న కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ. 12 వేలు ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నేలకొండపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు దుగ్గి నరసింహారావు, పెదపాక మల్లేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి రచ్చ నరసింహారావు, సిఐటియు మండల కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు, నాయకులు షేక్. మెహమూద్, కాలువ కోటేశ్వరరావు, గాదె వెంకటేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, డి.నాగేశ్వరరావు, సామాల మల్లికార్జున్, పెద్దిరాజు నరసయ్య, వాసంశెట్టి నరసయ్య, బషీరుద్దీన్, కొత్తూరు వెంకటాచారి, జి మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ర్యాలీ... 13న విదేశాల నుంచి బుద్ధిస్టులు రాక

**రాష్ట్ర మంత్రితో పాటు పురావస్తు శాఖ అధికారులు రాక**

**ఏర్పాట్లును పరిశీలించిన జెసీ, అదనపు కలెక్టర్, డీపీఓ**

**నేలకొండపల్లి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**



ప్రపంచ శాంతి కోసం బుద్ధిస్టులు చేపట్టిన ర్యాలీ ఈనెల 13 న ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బౌద్ధక్షేత్రం కు చేరుకుంటుంది. కాంబోడియా, థాయిలాండ్ దేశాల తో పాటు భారతదేశంలో బౌద్ధబిక్షువులు ప్రపంచ శాంతి ని కోరుతూ శాంతి ర్యాలీ లో భాగంగా దాదాపు 15 మంది బుద్ధిస్టులు బౌద్ధక్షేత్రంకు రానున్నారు. బౌద్ధక్షేత్రం వద్ద ప్రత్యేక ప్రార్ధనలు, ప్రవచనాలు చేసేందుకు వేదికను ఏర్పాటు చేయనున్నారు. బౌద్ధస్థూపం విశిష్టతను తెలుసుకునేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. 13వ తేదిన నేలకొండపల్లి ప్రధా నసెంటర్ నుంచి బౌద్ధక్షేత్రం వరకు శాంతి ర్యాలీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. విదేశీ బుద్ధిస్టులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి లు బౌద్ధక్షేత్రం ను సందర్శించారు. బౌద్ధబిక్షువులు ప్రార్ధన చేసే ప్రాంతం, ప్రవచనాలు చేసే వేదిక లకు సంబంధించి చర్చించారు. అదే విధంగా బౌద్ధక్షేత్రం అభివృద్ధిలో భాగంగా నూతనంగా రూపొందించనున్న మాస్టర్ ప్లాన్ పూర్తి స్థాయిలో సిద్ధం చేసినందున్న దాని పై చర్చించేందుకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు పురావస్తు శాఖ డైరెక్టర్, ఇతర అధికారులు కూడ హాజరు కానున్నట్లు తెలిపారు. ఏర్పాట్ల పై బౌద్ధ గురువు బంతె సద్దా రక్షిత తో చర్చించారు. ఈ కార్యక్రమంలో ,, మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు, మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, గ్రీన్ వే ఎన్విర్నాల్మెంట్ సొసైటీ అధ్యక్షుడు దుద్దెల రవికుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**కామేపల్లి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త ):**



కామేపల్లి మండలం జోగ్గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలను శుక్రవారం ఆనందోత్సవాల తో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. మున్నా, ఉపాధ్యాయురాలు వి.అనిత, సర్పంచ్ భూక్య సైదమ్మ లక్ష్మణ్, ఉప సర్పంచ్ జరపల అనిత గణేష్, ఎస్ఎంసి చైర్మన్ జర్పల బద్రి లు విద్యార్థిని విద్యార్థులతో కలిసి బతుకమ్మలను శోభాయ మానంగా పేర్చి బతుకమ్మ ఆటపాటల తో సందడి చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం మున్నా మాట్లాడుతూ త సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అన్నారు. అంబరాన్ని అంటే విధంగా సంబరాలు నిర్వహించి ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు,( ఆనందాన్ని పంచుకోవడం జరిగింది.




# పాడి పరిశ్రమతో రైతులుఆర్థికస్వాలంభన సాధించాలి



**నేలకొండపల్లి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):**

పాడి పరిశ్రమతో రైతులు ఆర్థికస్వాలంభన సాధించాలని విజయ డైయిరీ డిప్యూటీ డైరెక్టర్ కొడిరెక్క రవికుమార్ వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని విజయ డైయిరీ పాల ఉత్పత్తిదారులకు గేదెల కోసం రూ.1 లక్ష నుంచి రూ.10 లక్షల వరకు రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. శుక్రవారం తిరుమలాపురం గ్రామం నందుగోపాలమిత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన పశువైద్య శిభిరంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ కొడిరెక్క రవికుమార్ మాట్లాడుతూ విజయ డైయిరీ కి పాలు పోసే రైతులకు రెండు గేదెలకు రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం లీటర్ రూ.92లు రైతులకు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 150 కేంద్రాల నుంచి 2 వేలమంది రైతులు 5,500 లీటర్ల ను విజయ డైయిరీ కి పాలు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. రైతులకు అందించే గేదెలకు బీమా సౌకర్యం కూడ కల్పిస్తున్నట్లు చెప్పారు. పాడి పరిశ్రమం ను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. పాడి బాగుండాలంటే పశు వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు ఆర్.శ్రీనివాసరావు, పశు వైద్యాధికారి డాక్టర్ భువనేష్ కుమార్, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, గోపాలమిత్రులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వివాహిత మృతి

**ప్రభాత వార్త ఖమ్మం రూరల్:**



ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డులో విషాదం చోటుచేసుకుంది. సిపిఐ కార్యకర్త చల్ల ఉపేందర్ భార్య చల్ల కవిత (26) శుక్రవారం ఉదయం ఇంటి వద్ద విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. చిన్న వయసులోనే ఆమె ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మృతురాలి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.మృతురాలు కవితకు భర్త ఉపేందర్‌తో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తల్లిని కోల్పోయిన ఇద్దరు చిన్నారులను చూసి స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

# విద్యుత్ షాక్ తో బాలుడు మృతి

**నేలకొండపల్లి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త ):**

పొట్టకూటి కోసం రాష్ట్రాలను దాటుకుని వచ్చి పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై బాలుడు మృతి చెందిన ఘటన చోట చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం రాజస్థాన్ కు చెందిన సునీల్ కుమార్ (19) అనే బాలుడు ఓ కాంట్రాక్టర్ వద్ద పని చేసేందుకు వచ్చారు. కోదాడలో నివాసం ఉంటూ కూలీ పనులు చేస్తున్నాడు. కొత్తకొత్తూరు ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న భవనంలో శుక్రవారం పని చేస్తుండగా సదరు బాలుడు కు పైపు లు కిటికీలు ద్వారా అందిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురయ్యాడు. వైద్యం కోసం నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు అన్న హనుమానరామ్ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఎల్1 జాబితాలోకి తీసుకురావాలి**

**నిర్దేశించిన నమూనాలో వాస్తవ సమాచారంతో నివేదికలు సమర్పించాలి**

**ఎల్2, ఎల్3, ఎల్0, కొత్త దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి**

**స్లాబ్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి**

**గృహ నిర్మాణ శాఖ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్09: (ప్రభాతవార్త)**

ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.

గృహ నిర్మాణ శాఖ పనుల పురోగతిపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షి ంచారు.



జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన నివేదికలను నిర్దేశించిన నమూనాలో వాస్తవ సమాచారంతో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వాస్తవ వివరాలు సమర్పించకుండా నిరక్ష ్యం వహిస్తే సమీక్షలు కొనసాగించడంతో పాటు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో పథకం అమలుకు ఎవరు బాధ్యత వహిస్తున్నారో స్పష్టంగా నిర్ధారించుకొని, ప్రతి అధికారి తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.

**మండల స్థాయిలో ఎంపీడీవోలదే పూర్తి బాధ్యత :**

మండల స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు ఎంపీడీవోలు పూర్తి బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. హౌసింగ్ ఏ.ఈ లు ఎం.పీ.డీ.వో ల సమన్వయంతో పనిచేయాలని, సర్వే వివరాల సేకరణ, నివేదికల సమర్పణ, క్షేత్రస్థాయిలో తలెత్తే సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**అర్హులైన దరఖాస్తులను ఎల్1 జాబితా లోకి తీసుకురావాలి :**

ఎల్1 జాబితాలోని దరఖాస్తులను గెజిటెడ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హతను నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్2 జాబితాలోని దరఖాస్తుదారుల అర్హత, భూమి పత్రాల లభ్యతను పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు సమన్వయంతో పరిశీలించి, అర్హులైన వారిని నిబంధనల ప్రకారం ఎల్1 జాబితాలోకి తీసుకురావాలని సూచించారు.

భూమి పత్రాలు లేవనే కారణంతో అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం సరికాదని కలెక్టర్ పేర్కొన్నారు. భూమి ప్రభుత్వ భూమా, ప్రభుత్వ అవసరాలకు కేటాయించిన భూమా, లేక అభ్యంతరాలు లేని ఇతర భూమా అనే అంశాలను సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని నిర్ధారించాలని తెలిపారు. స్థానిక సర్పంచ్‌లు, గ్రామ పెద్దలతో చర్చించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. భూమికి సంబంధించిన యాజమాన్య పత్రాలు అందుబాటులో లేకపోయినా, నిబంధనలకు అనుగుణంగా విద్యుత్ బిల్లులు, ఇతర ఆధారాలను పరిశీలించి, మిగిలిన అర్హతలు సరిపోతే దరఖాస్తులను ఎల్1 స్థాయికి పంపించాలని ఆదేశించారు. ఈ అంశాలపై శిక్షణ సమయంలోనే స్పష్టమైన సూచనలు జారీ చేశామని తెలిపారు.

**ఎల్0, ఎల్3, కొత్త దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి :**

ఎల్3 జాబితాలో ఉన్న లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారిని ఎల్1 జాబితాలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్2, ఎల్3, ఎల్0 జాబితాల్లోని దరఖాస్తులతో పాటు కొత్తగా వచ్చిన దరఖాస్తులను కూడా నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన వారిని ఎల్1 స్థాయికి తీసుకురావాలని సూచించారు.

ఎల్0, కొత్త దరఖాస్తుల వివరాలను నిర్దేశించిన నమూనాలో తయారు చేసి హౌసింగ్ పీడీకి పంపాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఇందుకోసం అన్ని మండలాలకు ఒకే విధమైన నమూనాను రూపొందించాలని సూచించారు.

గెజిటెడ్ అధికారుల పరిశీలన అనంతరం అర్హులైన ఎల్1 దరఖాస్తులు కలెక్టర్ లాగిన్‌కు చేరుతాయని, అనంతరం సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి విచారణ వివరాలు, స్పష్టమైన సిఫార్సులు, సమర్థన నివేదికలను కలెక్టర్‌కు భౌతికంగా సమర్పించాలని ఆదేశించారు. ప్రతి మండలంలో కలెక్టర్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి సిఫార్సులు పంపించాలని సూచించారు.

స్లాబ్ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలి :

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో స్లాబ్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న ఇళ్లకు చెల్లించే 25 శాతం మొత్తానికి సంబంధించి స్లాబ్ విస్తీర్ణ నిబంధనలను పాటించాలని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా స్లాబ్ వేయని ఇళ్లకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. ఈ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి మండలంలో ప్రత్యేకంగా మీడియా సమావేశాలు నిర్వహించాలని, స్లాబ్ నిబంధనలపై ప్రత్యేక పత్రికా ప్రకటన విడుదల చేయాలని ఆదేశించారు.

మొదటి విడతలో ఎల్3 జాబితా నుంచి ఇళ్లు మంజూరై, క్షేత్రస్థాయిలో నిర్మాణ పనులు ప్రారంభించి, పనుల వివరాలు నమోదు చేసిన లబ్ధిదారులకు ఒకేసారి మినహాయింపుగా ప్రభుత్వం చెల్లింపులు చేస్తుందని తెలిపారు. అయితే పనులు ప్రారంభించని, నిర్మాణ వివరాలు నమోదు కాని ఇళ్లకు ఈ మినహాయింపు వర్తించదని స్పష్టం చేశారు.

ఇలాంటి ఇళ్ల లబ్ధిదారులు ప్రస్తుతం నిర్మాణ పనులు ప్రారంభించకుండా గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా గుర్తించిన ఇళ్లకు సంబంధించి ఈ సమాచారం లబ్ధిదారులకు తప్పనిసరిగా చేరాలని సూచించారు. అర్హత పరిశీలన అనంతరం నిబంధనల ప్రకారం ఎల్1 జాబితాలోకి మార్పు జరిగిన తరువాతే తదుపరి నిర్మాణ పనులకు సంబంధించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పట్టణ ప్రాంతాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా నిరంతరం పర్యవేక్షి ంచాలని తెలిపారు. బేస్‌మెంట్ నిర్మాణం పూర్తయిన తరువాత కూడా పనుల్లో పురోగతి లేకపోతే సంబంధిత లబ్ధిదారులకు నోటీసులు జారీ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సంబంధిత హౌసింగ్ ఏఈలు, తహసీల్దార్లు సంయుక్తంగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి రెండు పడక గదుల ఇళ్ల వాస్తవ పరిస్థితులను నమోదు చేయాలని ఆదేశించారు.

**క్షేత్రస్థాయిలో ఫలితాలు సాధించాలి :**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రాధాన్యతను క్షేత్ర స్థాయి సిబ్బంది అర్థం చేసుకొని బాధ్యతా యుతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించి పనుల్లో స్పష్టమైన పురోగతి సాధించాలని సూచించారు. నిరక్ష ్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఇందిరమ్మ ఇళ్ల నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు, తల్లాడ, రఘునాథ పాలెం, ఖమ్మం అర్బన్, మధిర తహసీల్దార్లు, ఈడీఎం దుర్గాప్రసాద్, ఇందిరమ్మ ఇళ్ల ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలకు పల్లెల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి**

**బతుకమ్మ ఘాట్ల నిర్మాణంపై సీతక్క ఆదేశాలు**



**కొత్తగూడెం, అక్టోబర్ 9 ప్రభాతవార్త**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. ఈ మేరకు ఆమె పలు ఆదేశాలు జారీ చేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, పంచాయతీల్లో అందుబాటులో ఉన్న నిధులతో బతుకమ్మలు ఆడే ప్రదేశాలను శుభ్రం చేయించి మహిళలకు అవసరమైన వసతులు కల్పించాలని సర్పంచ్‌లకు సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో బతుకమ్మల నిమజ్జనం కోసం అనువైన ప్రదేశాలను గుర్తించి బతుకమ్మ ఘాట్లు నిర్మించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి అవసరమైన సర్క్యులర్లు కూడా జారీ చేసినట్లు తెలిపారు. వీబీజీ రామ్ జీ పథకం నిధులను వినియోగించుకునే అవకాశాలను పరిశీలించి, స్థానిక ఉపాధి హామీ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ బతుకమ్మ ఘాట్ల నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి ఆడబిడ్డ ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ ఆడుతూ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జనం చేసుకునేలా ఏర్పాట్లు చేయడం సర్పంచ్‌ల బాధ్యత అని స్పష్టం చేశారు. సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ బతుకమ్మ సంబరాలను గ్రామాల్లో ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

## విద్యా రంగంలో బాధ్యతలు... వైద్య విద్యలో ప్రతిభ

**ఎం.డి.లో ప్రథమ శ్రేణితో డా. సాయి గీతిక సత్తా**

**శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య అభినందనలు**

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 9,ప్రభాతవార్త:**

శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో అకడమిక్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే వైద్య విద్యలోనూ ప్రతిభ చాటిన డా. సాయి గీతిక పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఎం.డి. జనరల్ మెడిసిన్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి తన పట్టుదలను, అంకితభావాన్ని చాటుకున్నారు. విద్యా రంగంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ, మరోవైపు వైద్య విద్యలో ఉన్నత లక్ష్యాన్ని చేరుకున్న సాయి గీతికను శ్రీ చైతన్య



విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య అభినందించారు. ఆమె సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డా. సాయి గీతిక మాట్లాడు తూ.. భవిష్యత్తులో వైద్య రంగంతో పాటు విద్యా రంగంలోనూ తన సేవలను కొనసాగిస్తానని స్పష్టం చేశారు. వైద్య సేవల ద్వారా ప్రజలకు అండగా నిలవడంతోపాటు, విద్యా రంగంలో విద్యార్థుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. వృత్తిపరమైన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూనే ఉన్నత విద్యలో లక్ష్యాన్ని సాధించిన డా. సాయి గీతిక విజయంపై విద్యా, వైద్య రంగాల ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రపంచం పై పెత్తనంకు అమెరికా ఆరాటం

## చేగువేరా స్ఫూర్తితో పోరాటాలు

కారేపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త

ప్రపంచ దేశాలపై పెత్తనం కోసం అమెరికా ఆరాట పడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు విమర్శించారు. ప్రపంచ విప్లవకారుడు, యూత్ ఐకాన్, చేగువేరా 59వ వర్ధంతిని సిపిఐ(ఎం) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యూబాలో విప్లవం సాధించడంలోనూ అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎండ కట్టడంలో కీలక భూమిక పోషించి నిజమైన ప్రపంచ విప్లవకారుడుగా చేగువేరా నిలిచారని కొనియాడారు. వనరులను దోచుకోవడం కోసమే ట్రంఫ్ పశ్చిమ ఆసియా దేశాలపై యుద్ధం చేస్తున్నాడన్నారు. గుత్తాధిపత్యం ఎంతటి ప్రమాదాన్ని కల్గిస్తుందో ప్రపంచ దేశాలపై అమెరిరావిధిస్తున్న సుంకాలు, నిర్భంధాలు తేటతెల్లం చేస్తున్నాయన్నారు. ఈ ప్రమాదాన్ని చేగువేరా చాలా ఎండ్ల క్రిందటే గుర్తించి ప్రపంచ దేశాలను హెచ్చరించటంతో పాటు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికై తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. అమెరికా పక్కలో బల్లెంలా ఉన్న చేగువేరా ను బొలివియాలో అమెరికా హత్య చేసిందని విమర్శించారు. చేగువేరా మార్గదర్శకంగా, స్ఫూర్తితో నేటి యువత పోరాడుతున్నారన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కేసగాని ఉపేందర్, చల్లా మల్లమ్మ, గజ్జెల శ్రీను, శనగ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సెలవుల సమయంలో తరగతులు నిర్వహించ వద్దు

వైరా అక్టోబర్ 9(ప్రభాతవార్త)



వైరా మండలంలోని అన్ని ప్రభుత్వ స్థానిక మరియు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, కరస్పాండెంట్లకు తెలియజేయునది ఏమనగా, 10102026 నుండి 22102026 వరకు పాఠశాలలకూ దసరా సెలవులు ప్రకటించబడినవి. ఈ దసరా సెలవుల సమయంలో ఏ యాజమాన్యం లోని పాఠశాలలు తరగతులు నిర్వహించరాదు. సెలవుల సమయంలో తరగతులు నిర్వహించినట్లు విద్యాశాఖాధికారుల దృష్టికి వచ్చినట్లయితే, సంబంధిత సంస్థల పై నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయి. కావున, మండలంలోని అన్ని యాజమాన్యా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ ఆదేశాలను అమలుచేయాలని తెలుపనైనది.

## బురద రాఘవాపురం ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



ఏన్కూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త

:మండల పరిధిలోని బురద రాఘవాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సం బరాలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్క ృతి..సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని విద్యార్థినులు..ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి వేడుక ల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థినులు బతుకమ్మలను పూలతో అలంకరించి..సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. ఉపాధ్యాయులు.. విద్యార్థులు..తెలంగాణ జానపద గీతాలు ఆలపిస్తూ.. తుకమ్మ ల చుట్టూ తిరుగుతూ కోలాటాలు..సంప్రదాయ నృత్యాలు చేస్తూ సందడి చేశారు.పాఠశాల ప్రాంగణం పూల సోయ గాలతో..విద్యార్థుల ఆటపాటలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ వేడుకల ద్వారా విద్యార్థులకు తె లంగాణ సంస్క ృతి..సంప్రదాయాల గొప్పతనంతో పాటు పూల ప్రాముఖ్యత.. ప్రకృతి పరిరక్షణపై అవగాహనకల్పిం చారు. మన పండుగలు, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందనే సం దేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.పాఠశాల ఉపాధ్యాయులు..విద్యార్థుల సమిష్టి భాగస్వామ్యంతో బతుకమ్మ సంబరాలు విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగబోయిన రాణి, ఉపసర్పంచ్ బర ప టి వెంకటనారాయణ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాగి సుజాత,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పూల సోయాగం..ఆటపాటల సందడి సకల శుభాల నిచ్చే..బతుకమ్మ పండుగ!

**నేటి నుంచి బతుకమ్మ సంబరాలు షురూ..ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా పూల పండుగకు సర్వం సిద్ధం.తెలంగాణ సంస్కృతి సం ప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ. ఆటపాటలతో మహిళల సందడి.**

ఏన్కూరు, అక్టోబర్ 09, ప్రభాత వార్త

:సంస్క ృతి..సంప్రదాయం.. భక్తి.. ప్రకృతిమయం..ఆట..పాట..అనుబంధం..ఆకర్షణ..సహకారం..ఐక్యత..రుచి.. వైవి



ధ్యం..రంగు..హంగులు..ఇవన్నీ కలిగిన సంబరాలు ఏమైనా ఉన్నాయా..? అని తరచి చూస్తే బతుకమ్మ పండుగ కనిపిస్తుంది.తెలంగాణ సంస్క ృతి..సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు నేటి నుంచి ప్రా రంభం కానున్నాయి.ప్రకృతిని ఆరాధిస్తూ..పూలను దేవతగా కొలుస్తూ మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకు నే ఈ పండుగకు తెలంగాణ ఆడపడుచులు సిద్ధమవుతున్నారు.రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి..వాటి చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేయడం ఈ పండుగ ప్రత్యేకత.పల్లెల నుంచి పట్టణాల వరకు ఎక్క డ చూసినా బతుకమ్మ సందడి నెలకొననుంది.పూలనే పూజించే అపురూప సంప్రదాయం బతుకమ్మ పండుగ..తె లంగాణ సంస్క ృతి..సాంప్రదాయాలకు అద్దం పట్టే..బతుకమ్మ పండుగలో పూలదే ప్రధాన ఆకర్షణ..తెలంగాణ ప్రజ ల జీవన విధానానికి..ప్రకృతితో వారికున్న అనుబంధానికి అ ద ం పడుతుంది.తంగేడు..గునుగు..బంతి..చామంతి తదితర రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి ప్రత్యేకంగా అలంకరిస్తారు.ప్రకృతిలో లభించే పూలను పూజిస్తూ.. ప్రకృతి పట్ల తమకున్న అనుబంధాన్ని చాటుకుంటారు. ప్రకృతి



ప్రసాదించిన పూలను అందంగా అలంకరించి గౌరమ్మను కొలవడం ఈ పండుగలోని అంతరార్థం.ప్రకృతిని గౌరవించడం..పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను చాటి చెప్పడం బతుకమ్మ పండుగ ప్రత్యేకతగా నిలుస్తుంది.పూలతో పేర్చిన బతుకమ్మలు రంగురంగుల శోభను సంతరించుకోగా..మహిళలు సంప్రదాయ వస్త్రధారణ..పండుగ వాతావరణానికి మరింత అందాన్ని తెస్తుంది.ఆట పాటలతో ఆడపడుచుల సందడి..బతుకమ్మను మధ్యలో ఉంచి..మహిళలంతా వలయాకారములో చేరి..చప్పట్లు కొడుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ..ఆడి పాడటం ఈ పండుగ ప్రత్యేకత.బతుకమ్మ అంటేనే ఆటపాటలు..ఆనందోత్సాహాలు..మహిళలు..యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి..పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ వలయంగా చేరి జానపద గీతాలు ఆలపిస్తూ ఉత్సాహంగా ఆడుతారు.కుటుంబ సభ్యులు..బంధువులు..స్నేహితులు ఒక చోట చేరి ఆనందాన్ని పంచుకుంటారు.చిన్నారుల నుంచి వృద్ధుల వరకు..అందరూ ఉత్సాహంగా పాల్గొనే ఈ పండుగ మహిళల మధ్య ఆత్మీయతను..అనుబంధాలను మరింత బలోపేతం చేస్తుంది.తరతరాలుగా వస్తున్న బతుకమ్మ పాటల్లో తెలంగాణ మట్టి వాసన..ఆడపడుచుల ఆత్మీయత..కుటుంబ అనుబంధాలు ప్రతిబిం బిస్తాయి.ఈ వేడుకలు మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు పాత సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేస్తున్నాయి.సమైక్యతకు ప్రత్యేకగా బతుకమ్మ : బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదు తెలంగాణ మహిళల ఐక్యతకు..ఆత్మీయతకు..సాంస్క ృతిక వైభవానికి ప్రతీక.కుల మత భేదాలకు అతీతంగా మహిళలంతా ఒకచోట చేరి సంబరాలు జరుపుకోవడం ఈ పండుగ లోని ప్రత్యేకత.గ్రామీణ ప్రాంతాలలోని..వాడవాడలా..పట్టణాలలోని కాలనీలలో బతుకమ్మ వేడుకలు తెలంగాణ జీవనశైలిని ప్రతిబింబిస్తాయి.నేటి తరం మహిళలు యువతులు సైతం ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ తెలంగాణ సంస్క ృతిని భావితరాలకు అందిస్తున్నారు.పూల ను కొనుగోలు.. బతుకమ్మల అలంకరణలు..పండుగకు అవసరమైన ఏర్పాట్లతో మహిళలు బిజీబిజీగా మారను న్నారు.సాయంత్రం వేళల్లో..బతుకమ్మల చుట్టూ చేరి..పాటలు పాడుతూ..నుత్యాలతో సందడి చేయనున్నారు.తొమ్మిది రోజుల పండుగ..ప్రత్యేకమైన వేడుకలుమహాలయ అమావాస్య నుంచి సద్దుల



బతుకమ్మ వరకు తొమ్మిది రో జులపాటు ఈ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు.ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేకతతో బతుకమ్మను పూ జిస్తూ నైవేద్యాలు సమర్పిస్తారు.చివరి రోజైన సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.చెరువులు..కుంటల వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేసి గౌరమ్మకు వీడ్కోలు పలుకుతారు.తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక :బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదు..తెలంగాణ ఆత్మగౌరవానికి..సాంస్క ృతిక వైభవా నికి ప్రతీక.మహిళల భాగస్వామ్యంతో తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం తెలంగాణ ప్రత్యేకతను ప్ర పంచానికి చాటిచెబుతోంది.ఆధునిక కాలంలోనూ తన ప్రాచీనతను, ప్రత్యేకతను నిలుపుకుంటూ బతుకమ్మ పండు గ ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపుతోంది.తెలంగాణ ఆడపడుచుల ఆనందానికి..ప్రతిరూపముగా నిలిచే బతుక మ్మ పండుగ.పూల పరిమళాలను వెదజల్లుతూ..మన సంస్క ృతి సంప్రదాయాలు గొప్పతనాన్ని చాటుతూ..మరో సారి ప్రజల హృదయాలలో పండుగ వెలుగులు నింపనుంది.నేటి నుంచి ప్రారంభమయ్యే బతుకమ్మ సంబరాలతో తెలంగాణ పల్లెలు,..పట్టణాలు పూల సోయగాలతో కళకళలాడనున్నాయి.

# ఏన్కూరులో ఈ నెల 13న జాబ్ మేళా

ఏన్కూరు, అక్టోబర్ 09, ప్రభాత వార్త

:నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణతో పాటు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 13వ తేదీన ఏన్కూరు మండల కేంద్రంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఐటీసీ..ఎంఎస్‌కే,ప్రథమ్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్.వెంకట్రావు తెలిపారు.ఏన్కూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి( ఎంపీడీవో)పల్లి భాగ్యశ్రీ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ జాబ్ మేళా ద్వారా ఎలక్ట్రీషియ న్.. సోలార్..బ్యూటీ పార్లర్..కంప్యూటర్..హోటల్ మేనేజ్‌మెంట్..మెకానికల్..నర్సింగ్ తదితర రంగాల్లో 45 రోజు లపాటు ఉచిత శిక్షణ అందించడంతో పాటు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన వివరించారు.అర్హతలు ఇవే...18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగి..8వ తరగతి,9వ తరగతి,10వ తరగతి,ఇంటర్,ఐటీఐ,డిగ్రీ,డిప్లొమా చదివిన అభ్యర్థులు కులమత భేదం లేకుండా ఈ జాబ్ మేళాకు అర్హులని ఆయన తెలి పారు.ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ..యువకులు ఈ నెల 13వ తేదీన తమ విద్యార్హతల ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ ప్రతులతో ఏన్కూరు మండల కేంద్రంలోని



ఎంపీడీఓ కార్యాలయానికి హాజరు కావాలని ఆయన సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో కేవలం 50 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని..నిరుద్యోగ యువతీ..యువకు లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ వెంకట్రావు కోరారు.వివరాలకు సెల్ నెంబర్ 91 7764 1543 ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.

# వోల్టేజ్ సమస్యలకు చెక్.. విద్యుత్ నష్టాలకు బ్రేక్!

**కెపాసిటర్ బ్యాంకులతో నాణ్యమైన విద్యుత్ సరఫరా..**

**అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల అవసరాన్ని తగ్గించే చర్యలు..**

**టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ గొట్టిముక్కుల మహేందర్..**

కొత్తగూడెం, అక్టోబర్ 9 ప్రభాతవార్త: విద్యుత్ సరఫరాలో వోల్టేజ్ సమస్యలను తగ్గించి, సాంకేతిక విద్యుత్ నష్టాలను నియంత్రించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా 33/11 కేవీ సబ్‌స్టేషన్లతో పాటు 11 కేవీ ఫీడర్ల వద్ద కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ తెలిపారు.

**199 కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటు..**




ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో 2 ఎంవీఏఆర్ సామర్థం కలిగిన 67, 1 ఎంవీఏఆర్ సామర్థం కలిగిన 35, 600 కేవీఏఆర్ సామర్థం కలిగిన 97 కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేసినట్లు ఎస్ఈ వెల్లడించారు. వీటి ద్వారా పవర్ ఫ్యాక్టర్ మెరుగుపడటంతో పాటు విద్యుత్ ప్రవాహంలో కలిగే నష్టాలను తగ్గించే అవకాశం ఉంటుందని వివరించారు.

**ట్రాన్స్ ఫార్మర్లపై తగ్గనున్న భారం..**

ఫీడర్లపై ఇండక్టివ్ లోడ్ అధికంగా ఉన్నప్పుడు పవర్ ఫ్యాక్టర్ తగ్గే అవకాశం ఉంటుందని, కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటు ఈ సమస్యను అధిగమించేందుకు దోహదపడుతుందని తెలిపారు. వీటి వల్ల ట్రాన్స్ ఫార్మర్లపై భారం తగ్గి, అందుబాటులో ఉన్న సామర్థ్యాన్ని సమర్థంగా వినియోగించుకోవచ్చన్నారు. ఫలితంగా పెరుగుతున్న విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా కొన్ని ప్రాంతాల్లో అదనపు పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు అవసరాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.

**మారుమూల ప్రాంతాలకూ మెరుగైన వోల్టేజ్..**

ముఖ్యంగా ఫీడర్ల చివరి ప్రాంతాల్లో వోల్టేజ్ స్థాయులు మెరుగుపడి, వినియోగదారులకు స్థిరమైన విద్యుత్ సరఫరా అందుతుందని ఎస్ఈ తెలిపారు. విద్యుత్ పరికరాల పనితీరు మెరుగుపడటంతో పాటు సరఫరా నాణ్యత పెరుగుతుందన్నారు. ఫీడర్లపై లోడ్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షి స్తూ అవసరమైన ప్రాంతాల్లో కెపాసిటర్ బ్యాంకులు, వోల్టేజ్ బూస్టర్లను ఏర్పాటు చేసి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

## దసరా మహోత్సవాలను విజయవంతం చేయండి

**ఈవో**

పాల్వంచ,అక్టోబర్ 09,ప్రభాత వార్త:



స్థానిక శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు ఈ నెల 11వ తేదీ నుండి 20వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి (ఈవో) తెలిపారు. శుక్రవారం దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ...అక్టోబర్ 11న స్థానిక ఎమ్మెల్యే శ్రీ కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన జరిపి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. పది రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో అమ్మవారు రోజూ వివిధ రూపాల్లో దర్శనమివ్వనున్నారని, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా విజయదశమి రోజున (అక్టోబర్ 20న) దేవస్థాన కోనేరులో కన్నులపండువగా తెప్పోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, ప్రత్యేక క్యూలైన్లు, పారిశుధ్యం, భద్రత తదితర మౌలిక వసతులను విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ దసరా మహోత్సవాలలో భక్తులు, దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని, ఉత్సవాల విజయవంతానికి స్థానిక ప్రజలు, దాతలు దేవాదాయ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## మిస్సింగ్ బాలిక ఆచూకీ లభ్యం

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:

లక్ష్మీదేవి మండలం జయశంకర్ కాలనీ వాసి మైనర్ బాలిక (7) కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నుండి గురువారం ఉదయం 11 గంటలకు తప్పిపోయింది. బాలిక తండ్రి కొత్తగూడెం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, మూడవ పట్టణ పోలీస్ అధికారులు వెంటనే రంగంలో దిగి సిసి కెమెరాలు ఆధారంగా ఆచూకీ కోసం రెస్క్యూ ప్రారంభించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాలతో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ బానోత్ సందీప్, టీం సభ్యులు గాడిద భవానీ, ఆవునూరి భావన, దేవరకొండ రంజిత్ గాలింపు చర్యలు చేపట్టారు. కొత్తగూడెం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆదేశాలతో , పోలీస్ సిబ్బంది మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా టీం చేసిన ప్రయత్నాలు ఫలించి మైనర్ బాలిక ఆచూకీ ఈ రోజు మధ్యాహ్నం రెండు గంటలకు రామవరం లో గుర్తించారు. బాలికను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందుకు హాజరు పరుచగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సబ్బాతి సుమిత్రా దేవి మహమ్మద్ సాదిక్ పాషా బాలికను తండ్రి కి అప్పగించారు. ఇరవై నాలుగు గంటల్లోనే బాలిక ను తల్లిదండ్రుల వద్దకు చేర్చిన కొత్తగూడెం మూడవ పట్టణ పోలీస్ సిబ్బందికి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా టీం కు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సబ్బాతి సుమిత్రా దేవి, మహమ్మద్ సాదిక్ పాషా లు అభినందించారు. పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు ఒంటరిగా ఎక్కడ అయిన కనబడితే వారి సమాచారం వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి తెలియ చేయలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు తెలియ చేశారు.




## కోతులను దత్తత తీసుకొని ఆహారం, పునరావాసం కల్పించాలి

**సింగరేణి జీఎంకు మాల మహానాడు వినతి**

రుద్రంపూర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం చూపాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏరియా జీఎం సీహెచ్ వెంకటరమణను కలిసి వినతిపత్రం అందజేశారు. అడవుల నరికివేతతో ఆహారం, ఆవాసం కోల్పోయిన కోతులు జనావాసాల్లోకి వచ్చి మహిళలు, పిల్లలు, వృద్ధులపై దాడులకు దిగుతున్నాయని తెలిపారు. అడవులు తిరిగి అభివృద్ధి చెందే వరకు సింగరేణి కోతులను దత్తత తీసుకొని, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆహారం అందించాలని కోరారు. కోతులను పట్టి వదిలేయడం తాత్కాలిక పరిష్కారమేనని, శాశ్వత చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్య పరిష్కరించకపోతే ప్రజలు, జంతు ప్రేమికులు, కుల సంఘాలు, రాజకీయ పార్టీలతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని జీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధన్‌బాద్ సర్పంచ్ గుగులోతు జ్యోతి, ఉపసర్పంచ్ భూక్య ప్రేమ్‌కుమార్, మాజీ సర్పంచ్ బానోతు రాందాస్, సరేళ్ల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## పెనగడప మహాలక్ష్మి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**11న జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలకు శ్రీకారం**

రుద్రంపూర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త: పెనగడప గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈ నెల 11వ తేదీ ఆదివారం సింగరేణి జనరల్ మేనేజర్ సీహెచ్ వెంకటరమణ దంపతులు, మహాలక్ష్మి దేవాలయ సేవా ట్రస్ట్ చైర్మన్ దంపతుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామ భక్త మండలి సభ్యులు, భక్తులు, పుణ్యస్త్రీమూర్తుల భాగస్వామ్యంతో శరన్నవరాత్రి సంకల్ప పూజలు నిర్వహించనున్నారు. ఉత్సవాల నిర్వహణకు జగద్గురువులు శ్రీశ్రీశ్రీ కంచి కామకోటి పీఠాధిపతుల అనుగ్రహ ఆశీస్సులు పొందినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సీహెచ్ వెంకటరమణ దంపతులను కమిటీ సభ్యులు ఆహ్వానించారు.

## సమాచార హక్కు చట్టం అమలులో నిర్లక్ష్యం వద్దు!

**పారదర్శకత, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలి**

**జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి**

కొత్తగూడెం, అక్టోబర్ 9 ప్రభాతవార్త:



ప్రభుత్వ శాఖల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టం-2005ను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి అధికారులకు సూచించారు. పౌరులు కోరిన సమాచారాన్ని చట్ట నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా అందించాలని స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కొత్తగూడెం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమంలో ఆమె జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. అక్టోబర్ 5 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా అధికారులు సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ కార్యకలాపాలపై ప్రజలకు విశ్వాసం కలిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పద్మావతి సూచించారు. చట్టం ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల యం.యల్.సి ఓటు సకాలంలో ఆన్లైన్ లో నమోదు చేసుకోండి

కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త

ఖమ్మంనల్లగొండవరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రుల సకాలంలో స్పందించి అర్హత కలిగిన పట్టభద్రులు ఓటును నమోదు చేసుకోవాలని పేరువంచ గ్రామ పంచాయితీ మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాస రావు తెలిపారు. ఓటు నమోదు చేసుకోవడానికి చివరి తేదీ నవంబర్ 6 కాగా పేరువంచ, ముగ్గు వెంకటాపురం గ్రామం పంచాయితీలలో గల పట్ట బద్రులు తప్పకుండా మీ సేవా, కంప్యూటర్ సెంటర్ నందు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఓటు నమోదు కోసం డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఓటు గుర్తింపు కార్డు, పాస్ ఫోటో సర్టిఫికెట్లు కంప్యూటర్ సెంటర్ కి తీస్కొని వెళ్లాలని అయన తెలిపారు.

# సమాచార హక్కు అమలులో భద్రాద్రికి రాష్ట్రస్థాయి గుర్తింపు

**కలెక్టర్ అంకిత్‌కు గవర్నర్ చేతుల మీదుగా అవార్డు**

**పారదర్శక పాలనకు పురస్కారం..**

**జిల్లా యంత్రాంగానికి ప్రశంసలు**



కొత్తగూడెం, అక్టోబర్ 9 ప్రభాతవార్త: సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమాచార హక్కు వారోత్సవాలు-2026 కార్యక్రమంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడం, సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించడం వంటి అంశాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఈ అవార్డులను ప్రదానం చేసింది. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారం పొందే హక్కు పౌరులకు లభించిందని, ప్రభుత్వ శాఖలు ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించేందుకు ఈ చట్టం కీలకమని అధికారులు పేర్కొన్నారు. కలెక్టర్ అంకిత్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సేవల మెరుగుదల, పరిపాలనలో పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ పనిచేస్తోంది. జిల్లాకు లభించిన ఈ అవార్డు ప్రజాకేంద్రిత పాలనను మరింత బలోపేతం చేసేందుకు ప్రోత్సాహాన్నిస్తుందని కలెక్టర్ అంకిత్ తెలిపారు. భవిష్యత్తులోనూ సమాచార హక్కు చట్ట నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ, పారదర్శకమైన పరిపాలన కొనసాగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారు

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**

**పెనుబల్లిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ స్థాయి సన్నాహక సమావేశం**

**ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు అయ్యేలా కృషి చేయాలి**



పెనుబల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. పెనుబల్లి మండలం, వీఎం బంజర్ లోని సన్నవద్ద ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన ఖమ్మం-నల్గొండ-వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ స్థాయి సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వ్యతిరేకతతో ఉన్నారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి అర్హుడైన గ్రాడ్యుయేట్ ఓటు నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉపాధ్యాయులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఎల్ఐసీ ఉద్యోగులు, వైద్య సిబ్బంది సహా అన్ని వర్గాల వారిని వ్యక్తిగతంగా కలిసి ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియను ఆన్‌లైన్‌లో త్వరితగతిన పూర్తి చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ప్రతిరోజూ ప్రజలను కలిసి ఓటు నమోదు చేయించాలని సూచించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరడం లేదని విమర్శించారు. ఉద్యోగులు పీఆర్సీ, డీఏలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆయా వర్గాల సమస్యలను ప్రజలకు వివరించి, వారి మద్దతును కోరాలని నాయకులకు సూచించారు. విద్యుత్ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సండ్ర...రాష్ట్రంలో రైతులు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. బొగ్గు నిల్వలను సక్రమంగా వినియోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రాధాన్యత ఇచ్చామని పేర్కొంటూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేస్తూ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని, అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేయించే బాధ్యతను తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మాజీ జెడ్పీటీసీ చెక్కిరాల మోహన్ రావు, లక్కినేని వినీల్, కోటగిరి సుధాకర్ బాబు, మందడపు అశోక్ కుమార్, ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు టీవీ రామారావు, సర్పంచులు నారపోగు శారద, బానోతు పావ, జొన్నలగడ్డ రాంబాబు, చింతనపు శ్రీనివాసరావు, చలికాని నీలాద్రి బాబు, కొప్పుల గోవిందరావు తదితర గ్రామాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ అంగన్ మిలన్ సేవా కార్యక్రమం



పెనుబల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా "అంగన్ మిలన్ సేవా" కార్యక్రమాన్ని పెనుబల్లి మండలంలో పెనుబల్లి మండల అధ్యక్షుడు బొర్ర నరసింహారావు అధ్యక్షతన అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుబల్లిమండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, టీకాలు, పోషణ మరియు బాలల అభివృద్ధి సేవలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, మహిళలు, చిన్నారులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. మిషన్ సాక్షం అంగన్వాడీ అండ్ పోషన్ 2.0ద్వారా అందుతున్న పోషణ, ఆరోగ్య సేవల గురించి వివరించారు. అలాగే మిషన్ ఇంద్రధనుష్ ద్వారా పిల్లలు, గర్భిణీలకు అందించే టీకాల ప్రాధాన్యతను తెలియజేశారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా అర్హత కలిగిన గర్భిణీలు, బాలింతలకు అందుతున్న ఆర్థిక సహాయం గురించి అవగాహన కల్పించారు. అలాగే హెచ్ పి వి టీకా కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ, బాలికల ఆరోగ్య పరిరక్షణలో టీకా ప్రాధాన్యతను వివరించారు. ఆరోగ్యవంతమైన తల్లి - ఆరోగ్యవంతమైన బిడ్డ - బలమైన భారత్ అనే లక్ష్యంతో ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య, సంక్షేమ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గాయం నాగరాజు పిల్లలు గర్భిణీ స్త్రీలు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# వర్షాభావంపై మండలాల వారీగా అధ్యయనం చేయాలి

**నీటి లభ్యతకు అనుగుణంగా యాసంగి సాగు ప్రణాళిక**

**కలెక్టర్లకు సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు**

కొత్తగూడెం, అక్టోబర్ 9 ప్రభాతవార్త:



వర్షాభావ పరిస్థితులపై మండలాల వారీగా అధ్యయనం చేసి, వర్షపాత లోటు, పంటల పరిస్థితులు, భూగర్భ జలమట్టాలు, తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వానాకాలం పంటలు, యాసంగి సాగు ప్రణాళిక, ఉపాధి పనులపై సమీక్షించారు. సాధారణ వర్షపాతంతో పోలిస్తే 20 శాతానికి పైగా లోటు ఉన్న మండలాలను గుర్తించి కరువు నివేదికలు సిద్ధం చేయాలన్నారు. నీటి లభ్యతకు అనుగుణంగా యాసంగి సాగు ప్రణాళిక రూపొందించి, నీటి ఎద్దడి ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామంలో వి బీ జీ రాం జి పథకం కింద కనీసం 60 మందికి ఉపాధి కల్పించాలని, ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, బోరుబావుల రీఛార్జ్ పనులను అక్టోబర్ 25లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. తాగునీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్ హైదరాబాద్ నుంచి పాల్గొనగా, ఐడీఓసీ నుంచి అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్వో పద్మావతి, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 16న ప్రకాశం స్టేడియంలో సింగరేణి బతుకమ్మ వేడుకలు

**మహిళలకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలి: జీఎం అజయ్‌కుమార్**

కొత్తగూడెం, అక్టోబర్ 9 ప్రభాతవార్త:



సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో అక్టోబర్ 14న ప్రధాన కార్యాలయంలో, 16న కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో బతుకమ్మ ప్రధాన వేడుకలు, ఫ్యామిలీ డే నిర్వహించనున్నట్లు జీఎం (పర్సనల్, వెల్ఫేర్, సీఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ) కే. అజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, కార్యక్రమానికి వచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మహిళలు తీసుకొచ్చే బతుకమ్మల్లో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.సమీక్షలో డీజీఎంలు బి. సీతారామ్, బి. శివకేశవరావు, ముకుంద సత్యనారాయణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాయపూర్ సర్పంచ్ తండ్రి కోలేటి కృష్ణయ్య అనారోగ్యంతో మృతి

**మాజీ ఎమ్మెల్యే సండ్ర తీవ్ర సంతాపం**

కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్తకల్లూరు మండలం, పాయపూర్ గ్రామ సర్పంచ్ కోలేటి శ్రీనివాసరావు తండ్రి కోలేటి కృష్ణయ్య (68) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య వారి నివాస గృహానికి వెళ్లి భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించి తీవ్ర సంతాపం, కుటుంబ సభ్యులకు పరగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుమారుడు గ్రామ సర్పంచ్ కోలేటి శ్రీనివాసరావు ను ఓదార్చారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, బిఆర్ఎస్ నాయకులు దేవరపల్లి నాగప్రసాద్, తాళ్లూరి రమేష్, అడ్వకేట్ గోసు వీరభద్రం , వాకధాని శ్రీనివాసరావు, దేవరపల్లి వెంకట్రావు, వసంతరావు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సమాయత్తం కావాలి

**పార్టీ నాయకులు, బూత్ ఏజెంట్లకు సండ్ర వెంకట వీరయ్య దిశానిర్దేశం. కల్లూరులోని వీకేఆర్ కన్వెన్షన్ హాల్‌లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ స్థాయి సన్నాహక సమావేశం.**



**కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

రానున్న ఖమ్మం-నల్గొండ-వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కల్లూరులోని వీకేఆర్ కన్వెన్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, ముఖ్య నేతలు,బూత్ ఏజెంట్లతో బూత్ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో బూత్ ఏజెంట్లు చురుకుగా వ్యవహరిస్తూ అర్హులైన గ్రాడ్యుయేట్లను గుర్తించి, వారికి ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షి స్తూ, ఎలాంటి అర్హులైన ఓటరు నమోదు కాకుండా మిగిలిపోకుండా నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ప్రజలను కలుస్తూ పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ జడ్ పీ టీ సీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, పుర కౌన్సిలర్లు పెడకంటి రామకృష్ణ, కనపర్తి శ్యామల రాజ్ కుమార్ దంపతులు, ఇస్మాయిల్, రేష్మ ఇంతియాజ్, కళ్యాణపు నవ్య కొండలరావు దంపతులు, దార్ల లక్ష్మీ ్మ నరసింహరావు, గ్రామ సర్పంచ్లు వేమకృష్ణ ,జినుగు శ్రీనివాసరావు, దేవరపల్లి భాస్కరరావు ,నాగమల్లేశ్వరరావు, బో బోలు లక్ష్మణ్ రావు, నర్వనేని పెద్దఅంజయ్య, పుసులూరి శ్రీనివాసరావు,కొరకొప్పు ప్రసాద్, శీలంశెట్టికిరణ్, దేవ భక్తిని వీరరాఘవ చౌదరి, బల్లి శెట్టి గోపాల్, కాటేపల్లి రజనీకాంత్, మోర్తాల, పిచ్చిరెడ్డి, కళ్యాణ్ కిషోర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## I ఆఫ్ 70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**దమ్మపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త:**



1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషతు నాయకులు కోరారు. శుక్రవారం మండలంలోని సుధాపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆదివాసి హక్కులు చట్టాలు రక్షి ంచాలని, జీవో నెంబర్ 3 స్థానంలో కొత్త జీవో ఏర్పాటు, ఏజెన్సీ ప్రాంతంలో100!! రిజర్వేషన్ అమలు చేయాలని, 1/70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజన ఇతరులు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ ఉపాసనహరించుకోవాలని లేని పక్షంలో గిరినేతరులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసినాయకులు కుంజా చిన్న బాబు, గ్రామ పెద్దలు మొగిలి కృష్ణ, వెలకం బాబురావు, కూరం వెంకటేశ్వరరావు, కూరం ప్రసాద్ కొర్సా వెంకటేశ్వరరావు, సోడెం వెంకటేశ్వరరావు, వీరస్వామి, కల్లూరు సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుంటిమడుగులో ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశాలు

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:**



మండలంలోని కోయరంగా పురం గ్రామ పంచాయతీ పరిధిలోని గుంటిమడుగు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు గృహప్రవేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బంధం రామకృష్ణ విజయ, వర్ష బుచ్చిరాజు పెంటమ్మ, బిట్టా యర్రయ్య లక్ష్మీ ్మకాంతమ్మ కుటుంబాలు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో తమ సొంతింట్లోకి అడుగుపెట్టాయి. పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారుల జీవితాల్లో కొత్త వెలుగులు నిండుతున్నాయి సొంతింటి కల నెరవేరడంతో ఆయా కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది పేదల సంక్షేమమే లక్ష ్యంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే జారె పేర్కొన్నారు. మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణపై సమీక్ష సమావేశం

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 09 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో అక్టోబర్ 10 నుంచి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న 52వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్20 బాలికల జూనియర్ కబడ్డీ పోటీల నేపథ్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, వివిధ శాఖల మధ్య సమన్వయం, క్రీడాకారిణులకు కల్పించాల్సిన సౌకర్యాలపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఈ పోటీల్లో పాల్గొనే బాలికలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాల్సిన అంశాలపై సమీక్షి ంచారు. క్రీడా మైదానంలో వసతులు, తాగునీరు, పారిశుద్ధం, విద్యుత్ సదుపాయాలు, వైద్య సేవలు, భద్రత తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకునేలా సమన్వయం చేసుకోవాలని చర్చించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ క్రీడా సంబరాల్లో క్రీడాకారిణులు, కోచ్‌లు, నిర్వాహకులు, ప్రేక్షకులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని సమావేశంలో ప్రాధాన్యత ఇచ్చారు. పోటీల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడం, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడం ద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చర్చించారు.

## సారపాక అభివృద్ధికి మరో ముందడుగు

**సారపాక, ప్రభాతవార్త:** సారపాక గ్రామంలో రూ.1.02 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. అంతకుముందు శ్రీ సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సైడ్ డ్రైన్ల నిర్మాణంతో మురుగునీటి పారుదల సమస్యలు పరిష్కారమై, గ్రామంలో పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఎంపీడీవో జమలారెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటినుండి శత చండి, సహిత నవదుర్గ, వనదుర్గ, మహాయాగం

**హాజరుకానున్న మంత్రి తుమ్మల**

**సత్తుపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త**

సత్తుపల్లి పట్టణంలోని పెద్ద వంతెన సమీపంలో శ్రీ లక్ష్మీ ్మ గణపతి దేవాలయం వద్ద ఆదివారం నుండి శత చండి, సహిత నవదుర్గ వనదుర్గ మహాయాగం ప్రారంభించనున్నట్లు శ్రీ లక్ష్మీ ్మ గణపతి ఆలయ అర్చకులు తేరాల సుబ్రహ్మణ్యేశ్వర శాస్త్రి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీదేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని 11వ తేదీ నుంచి ఈ నెల 20వ తేదీ వరకు ఈ మహా యాగం నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. అమ్మవారి దివ్య అనుగ్రహంతో లోక క్షేమం సర్వేజనా శ్రేయస్సు కోసం నిర్వహించబడుతున్న ఈ పవిత్ర శత చండీ సహిత నవదుర్గ, వనదుర్గ, మహాయాగం లో భక్తులందరూ సాధారణంగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని అర్చకులు తేరాల సుబ్రహ్మణ్యం శాస్త్రి కోరుతున్నారు. ఈశత చండి నవదుర్గ వనదుర్గ మహా యాగం కు రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతున్నట్లు తెలిపారు.

## అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న ఎలక్ట్రికల్ జిటోనేటర్ 29 లక్షల 69 వేల నగదు స్వాధీనం

**ఇద్దరు వ్యక్తులు, వాహనం రెండు సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**సత్తుపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త**




అక్రమంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుండి హైదరాబాద్ అక్రమంగా బొలోరో వాహనంలో ప్రభుత్వం నిషేధించిన ఎలక్ట్రికల్ జిటో నేటర్, పాటు రూ 29 లక్షల 69 వేల రూపాయలు నగదు రవాణా అవుతున్నట్టు హై లెవెల్ సమాచారం రావడంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు, యంసూరు పోలీసులు సంయుక్తంగా గురువారం అర్ధరాత్రి నిఘా ఏర్పాటు చేసి పట్టుకోవడం జరిగింది. ఎస్ఐ ప్రదీప్ తెలిపిన వివరాలు ప్రకారం టీఎస్08 యుఏ 22 98 నెంబర్ గల బొలెరో వాహనంలో ప్రభుత్వం నిషేధించిన ఎలెక్ట్రికల్ జిటో నేటర్, పెద్ద ఎత్తున నగదు అక్రమంగా తరలిస్తున్నట్లు ఖమ్మం టాస్క్ ఫోర్స్ పోలీసులకు, హై లెవెల్ సమాచారం రావటంతో ఏంసూరు పోలీసులు సహకారంతో ఏంసూరు సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద పోలీసులు గురువారం అర్ధరాత్రి నిఘా ఏర్పాటు చేసి తనిఖీ చేయడంతో పై నెంబర్ గల బొలెరో వాహనం పోలీసులకు చిక్కింది. పోలీసులు అదుపులో తీసుకొని వాహనంలోని ప్రభుత్వం నిషేధించిన మూడువేల ఎలక్ట్రికల్ జిటోనేటర్, వాహనంలో 29 లక్షల 69 వేల రూపాయలు నగదు ఉన్నట్లు గుర్తించి, వాహనంలో ఇద్దరు వ్యక్తులను, వారు నుండి రెండు సెల్ ఫోన్లను, స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి శుక్రవారం ఇద్దరు వ్యక్తులను రిమాండ్కు పంపినట్లు ఎస్సై ప్రదీప్ తెలిపారు.

## వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

**దమ్మపేట, అక్టోబర్ 09 ప్రభాతవార్త:**

జాతీయ వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా దమ్మపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ క్రమంలో అడవులు, వన్యప్రాణుల ప్రాముఖ్యతపై విద్యార్థులకు"వన్యప్రాణుల సంరక్షణ, జీవవైవిధ్యం" అనే అంశంపై వ్యాసరూప పోటీలను నిర్వహించారు. వ్యాసరూప పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దమ్మపేట ఎఫఆరఓ శ్రీనివాస్, పాఠశాల హెచఎం చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం ఎఫఆరఓ మాట్లాడుతూ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో అడవులు, వన్యప్రాణులు కీలక పాత్ర పోషిస్తాయని, వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జయరామ్, ఎఫ్‌బిఓలు రామారావు, రవి, బేస్‌క్యాంప్ సిబ్బంది రాకేష్, రాంబాబు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పువ్వాడ నగర్ లో త్వరలో ఇళ్ల స్థలాల సర్వే 7 ప్రత్యేక బృందాల ఏర్పాటు

**రఘునాథపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 9:**



మండలంలోనీ పువ్వాడ నగర్ లో త్వరలో ఇళ్ల స్థలాల సర్వే చేపట్టనున్నట్లు ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రఘునాథపాలెం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2009, 2016లో ప్రభుత్వం కోయచలక పరిధిలోని సర్వే నంబర్ 192లో దాదాపు 2,000 మందికి పైగా నిరుపేదలకు 75 గజాల చొప్పున ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిందని తెలిపారు. ఆ ప్రాంతంలో ఇండ్ల స్థలాలకు సంబంధించి తరచూ ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రాథమిక సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సర్వే కోసం జీపీవో, ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు ఒక బృందంగా మొత్తం 7 బృందాలను ఏర్పాటు చేశామని, ఆ బృందాలను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు) పర్యవేక్షిస్తారని తెలిపారు. అక్కడ నివాసం ఉంటున్న వారు అసలైన పట్టాదారులా, కొనుగోలు చేశారా, గిఫ్ట్ గా వచ్చిందా, స్థలాలు ఖాళీగా ఉన్నాయా అనే వివరాలను క్షేత్రస్థాయిలో సేకరిస్తామన్నారు. స్థానికులు తమ స్థలానికి సంబంధించిన పత్రాలతో పాటు ఆధార్, ఓటర్ ఐడీ చూపించాలని సూచించారు. ఎవరినీ అక్కడి నుంచి తొలగించబోమని, ఇది కేవలం వాస్తవ సమాచార సేకరణ కోసమేనని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, ఎలాంటి ఆందోళన చెందకుండా అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్వేత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల అస్తిత్వ ఆకాంక్షలకు వేదిక బతుకమ్మ పండుగ

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

## బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడ

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 9(ప్రభాత వార్త )**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనకు, సమస్త ప్రాణకోటికి జీవనాధారమైన ప్రకృతి వైభవానికి ప్రతిరూపమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం నుంచి బతుకమ్మ పండుగ సంబరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో బతుకమ్మ కీలక పాత్ర పోషించిందని, అన్ని వర్గాల ప్రజల అస్తిత్వ ఆకాంక్షలకు వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ పండుగకు రాష్ట్ర పండుగగా గుర్తింపునిచ్చి, ఘనంగా వేడుకలు నిర్వహించడంతో పాటు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బతుకమ్మ పండుగకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహం తగ్గిందనే భావన ప్రజల్లో ఉందని అన్నారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే పండుగల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తే ప్రజలు హర్షించరని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ వేడుకలను తెలంగాణ ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో, ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకోవాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆకాంక్షించారు.

# స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం (గుట్ట) ఆధ్వర్యంలో.. జమ్మిబండలో శరన్నవరాత్రుల వైభవం

**దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఆలయ అభివృద్ధి కమిటీ, భక్త బృందం సంయుక్త ఆధ్వర్యంలో పది రోజుల ఉత్సవాలు**

**రోజుకో అలంకారం.. నిత్యం విశేష పూజలు..**

**17న అన్నపూర్ణాదేవి అలంకరణతో అన్నప్రసాద వితరణ.**

**విజయదశమి వేళ గుట్ట నుంచి జమ్మిబండకు లక్ష్మీనరసింహ స్వామివారు.. భక్తుల సమక్షంలో శమీపూజ మహోత్సవం**

**ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 9: (ప్రభాతవార్త)**

ఖమ్మం నగరంలో భక్తి భావం వెల్లివిరియనుంది.. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడనుంది.. అమ్మవారి దివ్య అలంకరణలు, విశేష పూజలు, భక్తజనుల ఆరాధనలతో జమ్మిబండ పుణ్యవేదికగా ముస్తాబు కానుంది. దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అక్టోబరు 11 నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు ఆధ్యాత్మిక వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణలో



దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, శ్రీ స్వామివారి భక్త బృందం సంయుక్తంగా ఉత్సవాలను నిర్వహించనున్నారు. నవరాత్రుల వేళ.. అమ్మవారి దివ్య అలంకారాలునవరాత్రుల ప్రతి రోజూ అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో జరిగే పూజలు, కుంకుమార్చనలు, హారతులతో ఆలయ ప్రాంగణంలో భక్తిమయ వాతావరణం నెలకొననుంది. అమ్మవారి వివిధ రూపాలను దర్శించుకొని భక్తులు ఆధ్యాత్మికానందాన్ని పొందేలా కార్యక్రమాలను రూపొందించారు. భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు నిర్వాహకులు సమాయత్తమవుతున్నారు. అన్నపూర్ణాదేవి అలంకరణ.. అక్టోబరు 17న అన్నపూర్ణాదేవి అలంకరణ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ సందర్భంగా మధ్యాహ్నం 12.30 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టనున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించడంతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. విజయదశమి వేడుకలకు వైభవోపేత ఏర్పాట్లుఉత్సవాల ముగింపు ఘట్టమైన విజయదశమి పర్వదినాన ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగనున్నాయి. అక్టోబరు 20న సాయంత్రం 6.30 గంటలకు గుట్ట నుంచి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారు జమ్మిబండకు విచ్చేయనున్నారు. ముఖ్య అతిథులు, ఆహ్వానితులు, భక్తుల సమక్షంలో శమీపూజను వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేయనున్నారు. దేవీ నవరాత్రుల పవిత్రతను చాటుతూ, విజయదశమి ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రతిబింబించే ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి, స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# సర్వజ్ఞ సూపర్ కిడ్జ్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 9, ప్రభాత వార్త :**



సర్వజ్ఞ సూపర్ కిడ్ట్ క్యాంపస్ లో బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అందమైన సంప్రదాయ వస్త్రధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సర్వజ్ఞ విద్యాసంస్థల చైర్మన్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ , డైరెక్టర్ నీలిమ హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దానికి ఉన్న విశిష్ట స్థానాన్ని వివరించారు. అలాగే చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ విశిష్టతను తెలియజేశారు. బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని, పూలను పూజిస్తూ ప్రకృతిని గౌరవించడం, మహిళల ఐక్యతను చాటడం ఈ పండుగలోని ప్రధాన విశేషాలని పేర్కొన్నారు. దసరా పండుగ ధర్మం, సత్యం, మంచితనం ఎల్లప్పుడూ విజయం సాధిస్తాయనే సందేశాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రివేణి లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 9 ప్రభాత వార్త:** త్రివేణి పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఇలాంటి వేడుకల ద్వారా విద్యార్థులకు మన సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రకృతి పట్ల ప్రేమ, గౌరవం పెంపొందుతాయని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకొని, వాటిని భవిష్యత్తు తరాలకు అందించాలని సూచించారు. పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ పాటలతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సి. ఆర్. ఓ కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి సైన్స్ పోటీలకు స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ విద్యార్థిని

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 9 ప్రభాత వార్త:**

ఖమ్మం జిల్లా నుండి ఫుట్ ప్రెస్ నెమాటిక్ లిఫ్టర్ జాక్ ప్రాజెక్టుతో జాతీయ స్థాయికి ఎంపికైన స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ ప్రాజెక్ట్. స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని సి. హెచ్. అన్విత ఖమ్మంజిల్లా నుండి జాతీయస్థాయి ప్రదర్శన ప్రాజెక్ట్ పోటీలకు ఎంపికై జిల్లాకు గౌరవాన్ని తీసుకువచ్చింది. సామాజిక సమస్యల పరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానంతో ఫుట్ ప్రెస్ నెమాటిక్ లిఫ్టర్ జాక్ ఆవిష్కరణకు స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు తన వంతు సహాయ సహకారాలు అందివ్వడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ.. న్యూఢిల్లీలో నిర్వహించబోతున్న 12వ జాతీయ స్థాయి సైన్స్ ప్రాజెక్టు పోటీలకు ఖమ్మం జిల్లా నుండి ఒకే ఒక్క ప్రాజెక్టుగా స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ ప్రాజెక్టు ఎంపిక కావడం పట్ల సంతోషంగా ఉందని విద్యార్థినిని సి. హెచ్. అన్వితను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. విద్య సామాజిక సమస్యల పరిష్కారానికి ఉపయోగపడినప్పుడే



దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలియజేస్తూ దానికనుగుణంగా విద్యార్థులకు సాంకేతిక, నాణ్యమైన విద్యను అందిస్తూ ఆవిష్కరణలకు ముఖద్వారంగా స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ ఉంటుందని తెలియజేశారు. డైరెక్టర్ కొండా !!కృష్ణవేణి , ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే అత్యంత కీలకం

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే అత్యంత కీలకం: పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే అత్యంత కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామ పరిధిలో గల శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తతపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా కొత్త రూపాల్లో విస్తరిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ముఖ్యంగా యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తలు పాటించాలని పిలుపునిచ్చారు. సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని బ్యాంకు అధికారులమని ఫోన్ చేయడం, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు సేకరించడం, నకిలీ లింకులు పంపడం, ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో అధిక లాభాలు ఆశ చూపించడం, ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేయడం వంటి పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. కొందరు వ్యక్తులు పోలీసులమని, ఇతర ప్రభుత్వ అధికారులమని చెప్పి భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి ఫోన్ కాల్స్, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తొందరపడి డబ్బులు పంపవద్దని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు సమాచారం, ఓటీపీ, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను తెరవడం, అనధికారిక యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఇతరులకు ఫోన్ స్క్రీన్‌ను షేర్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలన్నారు. సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్లు ఏర్పాటు చేసుకోవాలని, రెండు దశల ధృవీకరణ (టూఫ్యాక్టర్ ఆథెంటికేషన్) సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కళాశాల విద్యార్థులు తమకు తెలిసిన సైబర్ భద్రతా అంశాలను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులకు వివరించాలని సూచించారు. ముఖ్యంగా ఆన్‌లైన్ బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులు, సోషల్ మీడియా వినియోగంపై అవగాహన లేని కుటుంబ సభ్యులకు తగిన సూచనలు చేయాలని అన్నారు. సైబర్ మోసానికి గురైన వారు ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సదస్సులో సైబర్ సెక్యూరిటీ విభాగ ఏసీపీ ఫణింద్ర, కళాశాల ప్రిన్సిపాల్ వెంకట చలపతి, ఖమ్మం రూరల్ కూసుమంచి, నెలకొండపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కళాశాల డీన్ డాక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు.

### వర్షాభావ పరిస్థితులపై క్షేత్రస్థాయిలో

# సమగ్ర అంచనాలు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**

**మండలాల వారీగా వర్షపాతం లోటు, పంటల నష్టాన్ని అంచనా వేయాలి.**

**త్రాగునీటి సరఫరా, భూగర్భ జలాలు, విద్యుత్ పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ.**

**వర్షాభావ పరిస్థితులు, ఉపాధి హామీ పనులపై సీఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**



ఖమ్మం వ్యవసాయం అక్టోబర్ 09: (ప్రభాతవార్త)

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో మండలాల వారీగా వర్షపాతం లోటును అంచనా వేసి, పంటల పరిస్థితులు, భూగర్భ జలాల లభ్యత, త్రాగునీటి సరఫరాపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయం, సాగునీరు, త్రాగునీటి సరఫరా, విద్యుత్ డిమాండ్, ఉపాధి హామీ పనులు, కరువు ప్రభావిత మండలాల గుర్తింపు, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, చేపట్టాల్సిన చర్యలపై సీఎస్ పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో వర్షపాతం పరిస్థితులను మండలాల వారీగా విశ్లేషించి, సాధారణ వర్షపాతంతో పోలిస్తే లోటు ఎంత ఉందో స్పష్టంగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. వర్షాభావ ప్రభావానికి గురైన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంటలు ఎండిపోయిన భూములు, పంటల ఎదుగుదలపై ఒత్తిడి ఉన్న ప్రాంతాలు, సాగు విస్తీర్ణం తగ్గిన వివరాలను సేకరించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా పంట నష్టాల అంచనాలను సిద్ధం చేసి సమగ్ర నివేదికలు అందించాలని తెలిపారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల తీవ్రతను నిరంతరంపర్యవేక్షిస్తూ, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తిపై వర్షాభావ ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులకు అవసరమైన సూచనలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. వానాకాలం పంటల పరిస్థితిని పరిశీలించడంతో పాటు రానున్న యాసంగి సీజన్‌లో నీటి లభ్యత, వర్షపాతం పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు గ్రామాల వారీగా త్రాగునీటి అవసరాలను అంచనా వేసి, సమస్యలు తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని తెలిపారు. భూగర్భ జలాల మట్టాలను పరిశీలిస్తూ, నీటి లభ్యత తగ్గుతున్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వర్షపాతం వివరాలు, వర్షపాత సూచీ, నేలలో తేమ శాతం, భూగర్భ జలాల పరిస్థితి, జలాశయాల్లో నీటి మట్టాలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు మండలాల వారీగా ఈ వివరాలను విశ్లేషించి, పంటల పరిస్థితులు, సాగునీటి లభ్యత, వర్షాభావ తీవ్రతను పరిగణనలోకి తీసుకొని ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరా, త్రాగునీటి పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ:జిల్లాలో విద్యుత్ సరఫరా పరిస్థితులను ప్రతిరోజూ పర్యవేక్షించాలని కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. పెరిగిన విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాలో సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వర్షాభావ పరిస్థితులపై చేపడుతున్న సమగ్ర సమీక్షకు అనుగుణంగా జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, వ్యవసాయం, త్రాగునీటి సరఫరా, ఉపాధి కల్పన, జల సంరక్షణకు సంబంధించిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, విద్యుత్ ఎస్ఈ శ్రీనివాసా చారి, సిపిఓ శ్రీనివాస్, పశు సంవర్ధక అధికారులు, ఇరిగేషన్, మిషన్ భగీరథ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంటకు శాశ్వత రహదారి నిర్మించండి

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ఆదివాసీ గిరిజనుల వినతి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతె గ్రామ పంచాయతీ పరిధిలోని చింతకుంట గ్రామానికి శాశ్వత రహదారి నిర్మించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. సుమారు 25 ఏళ్లుగా గ్రామంలో నివాసం ఉంటున్నప్పటికీ, నేటికీ సరైన రహదారి సౌకర్యం లేక అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నామని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మోతె గ్రామం నుంచి చింతకుంటకు వెళ్లేందుకు పక్కా రహదారి లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు తెలిపారు. ప్రస్తుతం కాలినడకన వెళ్లేందుకు కూడా అంతంతమాత్రంగా దారి ఉందని, వర్షాకాలంలో ఆ దారి గుంతలమయంగా మారి నీరు నిలిచిపోవడంతో ప్రయాణం మరింత కష్టతరంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, గర్భిణులు, వృద్ధులకు తప్పని ఇబ్బందులుసరైన రహదారి లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని, అత్యవసర సమయాల్లో వృద్ధులు, గర్భిణీ స్త్రీలను ఆసుపత్రులకు తరలించడం కష్టంగా మారుతోందని గిరిజనులు పేర్కొన్నారు. గ్రామంలోకి అంబులెన్స్ వచ్చే పరిస్థితి లేకపోవడంతో రోగులను మంచాలపై మోసుకుంటూ ప్రధాన రహదారి వరకు తీసుకెళ్లాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. కనీస రహదారి సౌకర్యం కూడా లేకపోవడం వల్ల అత్యవసర వైద్య సేవలు అందుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడిచినా తమ గ్రామానికి కనీస మౌలిక వసతులు అందకపోవడం బాధాకరమని గ్రామస్థులు అన్నారు. రహదారితో పాటు విద్యుత్, తాగునీటి సౌకర్యాలు కల్పించి తమ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యేను కోరారు. మోతె గ్రామం నుంచి చింతకుంట వరకు శాశ్వత రహదారి నిర్మాణం చేపట్టి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో రహదారి నిర్మాణానికి చర్యలు: ఎమ్మెల్యే పాయంచింతకుంట గ్రామస్థుల సమస్యలపై స్పందించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, గ్రామానికి రహదారి, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఎమ్మెల్యే హామీతో తమ గ్రామానికి రహదారి సౌకర్యం కలుగుతుందని చింతకుంట ఆదివాసీ గిరిజనులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పశువైద్య శిబిరంలో పశు పోషకులకు సూచనలు

**గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్య సేవలు విస్తరణ**

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 9)

దుమ్ముగూడెం మండలంలోని సీతానగరం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పశువైద్య శిబిరం విజయవంతమైంది ఈ శిబిరంలో భాగంగా గ్రామంలోని పశువులకు పశువైద్య పరీక్షలు నిర్వహించి వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పశువులకు అవసరమైన చికిత్సలు అందించారు దుమ్ముగూడెం మండల పశువైద్య అధికారి డా ఎన్ లిఖిత చర్ల మండల పశువైద్య అధికారి డా కె సుధారాణి పాల్గొని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి పశువుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సూచనలు అందించారు ఈ శిబిరానికి పర్ణశాల గ్రామ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు పాల్గొని రైతులకు తగు సూచనలు అందించారు పశు పోషకులను ఉద్దేశించి పశు వైద్యాధికారులు మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం పాడి పశువుల పోషణ వ్యాధుల నివారణ సకాలంలో టీకాలు వేయించడం పశువుల పరిశుభ్రత పాడి పశువుల సంరక్షణ వంటి అంశాలపై పశుపోషకులకు అవగాహన కల్పించారు పశువులకు అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశువైద్య కేంద్రాన్ని సంప్రదించాలని పశువైద్యుల సూచనల మేరకు చికిత్సలు అందించాలని వారు తెలిపారుగ్రామీణ ప్రాంతాల్లో పశువైద్య సేవలను విస్తరించడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు పశుపోషకుల ఆదాయాన్ని పెంపొందించేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని వైద్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు